بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 10 సంచిక : 41

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadr.in

09 అక్టోబర్ 2025 క్రీ, శ. 09 ఇఖా 1404 హి, శ.

16 రబీఉస్సాని 1447 హి,ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను నమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాకా! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاَنۡفِقُوۡا فِیۡ سَبِیۡلِ اللّٰہِ وَلَا تُلۡقُوۡا بِاَیۡدِیۡکُمۡ اِلَی التَّہۡلُکَۃِ ۚۖۛ وَاَحۡسِنُوۡا ۚۛ اِنَّ اللّٰہَ یُحِبُّ الۡمُحۡسِنِیۡنَ ○
(سورۃ البقرۃ:196)

**అనువాదం:** అల్లాహు మార్గములో ఖర్చు చేయుము. చేతులారా వినాశనమును కోరి తెచ్చుకోకుము. మంచినే చేయుదు. నిశ్చయముగా ఉపకారం చేయువారిని అల్లాహ్ ప్రేమించును.

**(బఖరహ్:196)**

## ప్రపంచమే సర్వం కాదనే విషయాన్ని నిశ్చయముగా గుర్తుంచుకో!. ఇక్కడ ఉన్నటు వంటి మనం అందరం వచ్చే సంవత్సరం కూడ ఉంటామని ఎవరు చెప్పగలరు.

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

మరణం ఖచ్చితముగా వచ్చునది. దాని నుండి ఎవరు తప్పించుకోలేరు. నాకు కనిపిస్తున్నదేమనగా, ప్రజలుఏమి పట్టనట్లుగా పదే పదే పైసలను లెక్కించుకుంటూ కూర్చుంటారు. కాని వయస్సును మాత్రం ఎప్పుడు లెక్కించుకోవడం లేదు. వయస్సును లెక్కించుకోవడం వైపు శ్రద్ధ లేనివాడు చాలా దురదృష్టవంతుడు. అన్నింటికంటే ముఖ్యమైనది, లెక్కించుకో దగినది వయస్సు మాత్రమే. మరణం వచ్చినప్పుడు ఆశలతోనే ఈ ప్రపంచాన్ని వీడేటట్లు ఉండకూడదు. ఖుర్ఆన్ షరీఫ్ ద్వారా తెలియునదేమనగా, ఏ విధముగానైతే ఈ ప్రపంచం నుండే స్వర్గపు జీవితం ప్రారంభమవుతుందో అదే విధముగా నరకపు జీవితము కూడ ఈ ప్రపంచం నుండే ప్రారంభమవుతుంది. కావున మానవుడు ఎప్పుడైతే అసంతృప్తిగా మరణిస్తాడో అప్పుడు అతడు అతి పెద్ద నరకంలో పడవేయబడుతాడు. ఎప్పుడైతే అతడు రకరకాల జబ్బులను చూస్తాడో, అనగా, కలరా, గత్తర,.... వంటి విచిత్రమైన రోగాలను లేద మరేవైన భయంకరమైన రోగాలకు గురి అయినచో అతడు మరణం కంటే ముందు ఒక మరణంను అనుభవిస్తాడు. ఆ మరణం మనస్సును, ఆత్మను పని చేయకుండా చేస్తుంది. అలా ఒక కోరిక మిగిలిపోయి ఉంటుంది. కొన్ని జబ్బులు మానవున్ని ఒకటి రెండు నిమిషాలు కూడ శ్వాసను తీసుకోనివ్వకుండా చేస్తాయి. జబ్బు పడడమే తరువాయి, వెంటనే మరణం వస్తుంది. ఎవరైతే తనను తాను ఒక మరణించు జంతువుగా భావించు కుంటాడో అతడు మానవున్ని నిరాశ రూపంలో నాశనం చేయునట్టి శిక్ష నుండి కాపాడుకొనుటకు ప్రయత్నించును.

మా బంధువులలో ఒకరు జబ్బు పడ్డారు. చివరికి మూత్రం కూడ ఆగిపోయింది. నల్లటి ఒక వాంతు చేసుకున్న వెంటనే అతని మెడ వాలిపోయింది. ఈ ప్రపంచమే సర్వం కాదు అని అప్పుడన్నాడు. కావున ప్రపంచమే సర్వం కాదనే విషయాన్ని నిశ్చయముగా గుర్తుంచుకో!. ఇక్కడ ఉన్నటు వంటి మనం అందరం వచ్చే సంవత్సరం కూడ ఉంటామని ఎవరు చెప్పగలరు?. గత సంవత్సరం ఉన్నటు వంటి అనేక మంది మిత్రులు ఈ సంవత్సరం మన మధ్యలో లేరు. వచ్చే సంవత్సరం వరకు మనం ఉండమని వారికి ఏమి తెలుసు?. కావున మనం తప్పకుండా ఉంటాము అని నేడు ఎవరు చెప్పగలరు. మరణించే వారిలో ఎవరి ఎవరి పేర్లు ఉన్నాయో ఎవరికి తెలుసు. కావున అసత్య బంధావ్యాన్ని వీడని, మరణం కంటే ముందే అల్లాహ్‌తో సంధి చేసుకోని వ్యక్తి అందరి కంటే ఎక్కువ మూర్ఖుడు, అజ్ఞానుడు. **(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 67-68, 2018)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■హజ్రత్ ఉక్బా బిన్ హారిస్ రజి ఇలా ఉల్లేఖించారు. వారు అబూ అహాబ్ బిన్ అజీజ్ గారి కుమార్తెను వివాహం చేసుకు న్నారు. వారి వద్దకు ఒక మహిళ వచ్చింది. నేను ఉక్బాకు మరియు అతను వివాహం చేసుకున్న యువతికి ఇద్దరికి పాలు త్రాపిం చాను అని ఆమే తెల్పింది. అందుకు ఉక్బా ఆమేతో " నీవు నాకు పాలు త్రాపించిన విషయం నాకు తెలియదు. పైగా నీవు కూడ ఎన్నడు ఈ విషయాన్ని నాకు చెప్పలేదు " అని అన్నాడు. ఆ తరువాత ఉక్బా రజి అబూ అహాబ్ కుటుంబీకులను ఈ విషయాన్ని గూర్చి అడిగారు. అందుకు ఎవరు కూడ ఆ మహిళ వారికి పాలు త్రాపించిన విషయం తెలియదని చెప్పారు. అప్పుడు వారు ప్రయాణం చేసి రసూలు ల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధి మదీనాకు చేరుకోని హుజూర్ (స)తో ఈ విషయాన్ని గూర్చి అడిగారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం "ఈ విషయం తెలిసిన తరువాత ఇంకా ఏమి మిగిలి ఉన్నది" అని అన్నారు. కావున ఉక్బా రజి ఆ మహిళకు విడాకులు ఇచ్చి మరొక మహిళను వివాహం చేసుకున్నారు..

## దేశ ఆర్థిక వ్యవస్థయే తలక్రిందులు అయ్యే విధముగా ఆభరణాల కోసం ఖర్చు చేయడాన్ని లేదా వారిలో గర్వం ఏర్పడు నట్టి స్థాయి వరకు వారికి ఆభరణాలను చేయించి ఇవ్వడంను వంటివాటిని ఇస్లాం వ్యతిరేకిస్తుంది.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు అల్ మోమినూన్ అధ్యాయపు 4వ సూక్తి ని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

ఈ క్రమంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారు. పురుషులు ఆభరణాలను ధరించరాదు. పట్టు వస్త్రాలను ధరించ కూడదు. అదే విధముగా బంగారం, వెండి పాత్రలను ఉపయోగించకూడదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. మహిళల కోసం ఆభరణాలు నిషేదం కాదు. కాని వారు కూడ సాధారణ పరిస్థితులలో ఆభరణాలను ధరించడాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయిష్టమును తెలియజేశారు. నిజానికి తమ అందాన్ని రెట్టింపు చేసుకోవడానికి ఆభరణాలను ధరించడం సబబే. కాని దేశ ఆర్థిక వ్యవస్థయే తలక్రిందులు అయ్యే విధముగా ఆభరణాల కోసం ఖర్చు చేయడాన్ని లేదా వారిలో గర్వం ఏర్పడు నట్టి స్థాయి వరకు వారికి ఆభరణాలను చేయించి ఇవ్వడంను వంటివాటిని ఇస్లాం వ్యతిరేకిస్తుంది. ఫలితముగా వారిలో అత్యాశ మరియు ఈర్ష్య పెరిగిపోతుంది. మహిళలు ఆభరణాలు ధరించుటకు అనుమతి గలదు. కాని ఒక స్థాయి మేరకు. కాని పురుషులు ఆభరణాలు ధరించ కూడదని ఖచ్చితముగా నిషేదించడమైనది. అదే విధముగా బంగారం, వెండి వంటి పాత్రల ఉపయోగాన్ని కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిషేదించారు.

అదే విధముగా ధనవంతులు, సంపన్నులు తమ వైభవాన్ని చాటడం కోసం తమ గృహాలలో చేసుకునే ఆలంకరణ వస్తువులు కూడ ఈ పరిదిలోకే వస్తాయి. కొందరు వారి వారి భవనాలను ఆలంక రించుకోవడం కోసం రకరకాల వస్తువులను కొనుగోలు చేస్తుండడాన్ని మనం చూస్తునే ఉంటాము. నిజానికి వాటి వలన ఎలాంటి ప్రయోజం ఉండదు. ఉ దా॥ కొందరు చీనీ పాత్రలను కొనుగోలు చేసి తమ ఇళ్ళలలో భద్రపర్చుకుంటారు. పైగా తాము చాలా విలువైన వస్తువులను కొనుగోలు చేశామని భావిస్తుంటారు. యూరప్ ప్రజలలో ప్రత్యేకించి ఇలాంటి జబ్బు ఉన్నది. వారు 5 వేల నుండి 10 వేల వరకు ఇలాంటి పాత్రల కొనుగోలు కోసం ఖర్చు చేస్తుంటారు. ఆపై ఈ పాత్రలు నేటి నుండి ఇన్ని వేల సంవత్సరాల క్రితం ఉపయోగించారు అని చెప్పుకుంటారు. లేదా పాత ఖాలీనులను చాలా ఎక్కువ రేట్లకు కొనుగోలు చేస్తుంటారు. తమ ఇళ్ళలో పర్చుకుంటారు. నిజానికి వాటిని పోలిన ఖాలీనులు 50 లేదా 60 రూపాయలకు బయట సులువుగా దొరుకుతాయి. అయినా కూడ వారు ఈ ఖాలీన్ ఫలాన రాజుకు చెందినది. ఈ ఖాలీన్ ఫలాన కాలానికి చెందినది అని ప్రజలకు చెప్పుకోవడానికి మాత్రమే వాటిని కొనుగోలు చేస్తుంటారు.

**(తదుపరి సంచికలో...)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను ఆధారం చేసుకోని ఈ రోజు కొన్ని యుద్ధాలను గూర్చి ప్రస్తావించెదను. చరిత్రలో హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి తురబా ప్రాంతంలో చేసిన యుద్ధంను గూర్చి గలదు. ఈ యుద్ధం హిజ్రి 7వ సం॥ షహ్బాన్ మాసంలో జరిగింది

---

మరొక యుద్ధ ప్రస్తావన గలదు. హజ్రత్ బిషర్ బిన్ సఅద్ రజి యుద్ధం. ఫదక్‌లో ఉన్నటు వంటి ముర్ర తెగవారితో ఈ యుద్ధం జరిగింది. ఈ యుద్ధం కూడ హిజ్రి 7వ సం॥ షహ్బాన్ మాసంలో హజ్రత్ బిషర్ బిన్ సఅద్ రజిగారి నాయకత్వంలో జరిగింది.

---

ఫిదఖ్ మదీనా నుండి 6 రాత్రుల దూరంలో, ఖైబర్‌కు సమీపంలో ఉంటుంది. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ప్రజలు ఇస్లాంకు వ్యతిరేకమగా కుట్రలు పన్నుతున్నారనే సమాచారం అందిన తరువాతనే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాటిని అణిచివేయడానికి యుద్ధ బృంధాలను పంపేవారు.

---

ఏది ఏమైనప్పటికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ గాలిబ్ రజిను 130 మంది అనుచరులతో పంపించారు. వీరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వతంత్ర బానిస హజ్రత్ యసార్ రజి గైడ్‌గా కొనసాగారు. ముసల్మానులు ఒక్కసారిగా వారిపై దాడి చేశారు.

---

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఘటనను ఈ విధముగా పేర్కొన్నారు. ఇలా వ్రాసారు. " ధర్మశాస్త్ర పాలన ఎల్లప్పుడు బాహ్యచర్యలను అనుసరించి ఉండాలని ఆశించేవారు. " అనగా బాహ్యముగా ఆచరించే పనుల దృష్ట్యా ధర్మశాస్త్ర ఆదేశాలను ఆచరించవలెను. అంతేగాని మనస్సులోని ఆలోచనలను బట్టి కాదు.

---

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉమ్రా (మక్కా సందర్శన)ను హిజ్రి 7వ సం॥ జుల్ ఖాయిదా మాసంలో అనగా ఫిబ్రవరి 629వ సం॥లో చేసినట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 7వ సం॥ జుల్ ఖాయిదా మాసంలో ఉమ్రతుల్ ఖజా కొరకు బయలు దేరినారు. ఈ మాసంలోనే గత సంవత్సరం మక్కా వాసులు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉమ్రా చేయకుండా అడ్డుకున్నారు. హుదైబియా ప్రాంతం నుండే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వచ్చారు. కావున ఆ ఉమ్రాను పూర్తి చేయడం కోసం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బయలుదేరినారు.

---

ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మక్కాలోకి ప్రవేశించినప్పుడు, కొంతమంది అవిశ్వాసులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్న బలమైన శత్రుత్వం మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఆయన సహచరులు తవాఫ్ చేయడం చూసి భరించలేక పర్వతాలకు పైకి వెళ్ళిపోయారు.

---

పాకిస్తాన్‌లోని అహ్మదీల కోసం దుఆలు చేయాలని నేను ప్రత్యేక విజ్ఞప్తి చేయాలనుకుంటున్నాను. పాకిస్తాన్‌లోని అహ్మదీలు కూడా తమ కోసం దుఆలు చేయాలి. నేను చెప్పినట్లుగా, వారు దురూద్ చదవడంపై దృష్టి పెట్టాలి వారు ఈ క్రింది వాటిని రోజుకు 200 సార్లు చదవాలి.

---

ఈరోజు కూడ కరాచీలో ఒక సంఘటన జరిగింది, అక్కడ అల్లర్లు మరియు ఉగ్రవాదులు, ఇస్లాంకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకున్నప్పటికీ, వాస్తవానికి వారు ఉగ్రవాదులే – మన మసీదులలో ఒకదానిపై దాడి చేశారు, అక్కడ ఒక అహ్మదీ కూడా అమరుడయ్యాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 18 ఏప్రిల్ 2025, ( 18 షహాదత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను ఆధారం చేసుకోని ఈ రోజు కొన్ని యుద్ధాలను గూర్చి ప్రస్తావించెదను. చరిత్రలో హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి తురబా ప్రాంతంలో చేసిన యుద్ధంను గూర్చి గలదు. ఈ యుద్ధం హిజ్రి 7వ సం॥ షహ్బాన్ మాసంలో జరిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజిను హవాజిన్ తెగ ఉన్నటు వంటి తురబా ప్రాంతం వైపు సాగనంపారు. తురబా మదీనా నుండి సుమారు 333 మైళ్ళ దూరంలో సనఅ మరియు నజ్రాన్ అంచున గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజికు 30 మంది సహచరులను అప్పగిస్తూ సాగనంపారు. ఈ యుద్ధానికి గల కారణమేమనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంక తురబా ప్రాంతంలో ఉన్నటు వంటి తెగలు ఇస్లాంకు వ్యతిరేకముగా కుట్రలకు పాల్పడుతున్నారు అని తెలిసింది. **(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, పేజి 89-90, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఘజ్వాత్ వ సరాయ పేజి 391, ఫరీదియ పబ్లిషర్స్ సాహివాల్)**

హజ్రత్ ఉమర్ రజి బయలుదేరినారు. వారికి తోడుగా బనూ హిలాల్ తెగకు చెందిన ఒక వ్యక్తి గైడ్‌గా ఉన్నాడు. అనుచరులు రాత్రివేళ ప్రయాణించేవారు, పగటి వేళ దాక్కునేవారు. తురబా ప్రాంతీయులకు ఈ విషయం తెలియగానే వారు అక్కడి నుండి పారిపోయారు. హజ్రత్ ఉమర్ రజి వారి ప్రాంతానికి చేరుకున్నారు. కాని అక్కడ ఎవరు లేకుండెను. వారు ఎత్తైన ప్రాంతాలకు పారిపోయారు. వారు పర్వతాలపైకి ఎక్కి దాక్కున్నారు. తమ సంపదను, జంతువులను కూడ తమతో పాటు ఆ కొండ ప్రాంతాలకు తీసుకవెళ్ళారు. అందువలన హజ్రత్ ఉమర్ రజి మదీనాకు తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఖుబా చుట్టు ప్రక్కల మదీనా నుండి 6 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ఒక కంచె ప్రాంతానికి చేరుకున్న తరుణంలో బనూ హిలాల్‌కు చెందిన ఆ వ్యక్తి హజ్రత్ ఉమర్ రజి తో " మీరు బనూ ఖస్అమ్ తెగపై దాడి చేయగలరా?. వారందరు కరువు కాటకాల వలన ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారు." అని అడిగాడు. అందుకు హజ్రత్ ఉమర్ రజి "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇందుకు ఆదేశించలేదు. వారు (స) నన్ను కేవలం తురబా ప్రాంతంలో ఉన్నటు వంటి హవాజిన్ ప్రజలతో మాత్రమే యుద్ధం చేయమని ఆదేశించారు." అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి మదీనాకు చేరుకున్నారు. **(షరఅ జర్కాని అలల్ మవాహిబ్ లిదున్నియా సంపుటి 3, పేజి 304,305, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996)(ప్రాంగ్ సీరత్ పేజి 85, జవార్ అకాడమి)**

ఎందుకనగా వారు మాత్రమే దుష్టత్వానికి పాల్పడేవారు. ముసల్మానులు అనవసరంగా దాడులు చేసేవారని ఆరోపణలు చేసేవారికి ఈ ఘటన అవి తప్పుడు ఆరోపణలు అని సాక్షమిస్తుంది.

మరొక యుద్ధ ప్రస్తావన గలదు. హజ్రత్ బిషర్ బిన్ సఅద్ రజి యుద్ధం. ఫదక్‌లో ఉన్నటు వంటి ముర్ర తెగవారితో ఈ యుద్ధం జరిగింది. ఈ యుద్ధం కూడ హిజ్రి 7వ సం॥ షహ్బాన్ మాసంలో హజ్రత్ బిషర్ బిన్ సఅద్ రజిగారి నాయకత్వంలో జరిగింది. హజ్రత్ బిషర్ రజి గారి ముద్దు పేరు అబూ నుఅమాన్. వారి తండ్రి పేరు సఅద్ బిన్ సఅలబ. వారు ఖజ్‌రజ్ తెగకు చెందినవారు. హజ్రత్ బిషర్ బిన్ సఅద్ రజి మూర్ఖత్వపు కాలంలోనే చదవడం వ్రాయడం నేర్చుకున్నారు. ఆ కాలంలో అరబ్‌లో చాలా తక్కువ మంది చదవడం, వ్రాయడం నేర్చుకునేవారు.

వీరు బైఅత్ అక్బా సానియాలో 70 మంది అన్సార్‌లతో కలిసి బైఅత్ చేశారు. వీరు బదర్, ఉహద్, ఖందఖ్ లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొన్నారు. సకీఫా బనూ సఅదా రోజున అన్సార్‌లలో అందరి కంటే ముందు హజ్రత్ బిషర్ బిన్ సఅద్ రజియే హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి చేతిలో బైఅత్ చేశారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారి ఖిలాఫత్ కాలంలో హిజ్రి 12వ సం॥లో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ నేతృత్వంలో జరిగిన అయినుత్తమ్‌రి యుద్ధంలో హజ్రత్ బిషర్ రజి పాల్గొన్నారు. మరియు ఆ యుద్ధంలోనే వీరమరణంను పొందారు. **(షరఅ జర్కాని, సంపుటి 3, పేజి 305-306, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(అల్ ఇస్తియాబ్, సంపుటి 1, పేజి 252-253, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

అయినుత్తమ్రీ అనేది కూఫా సమీపంలో ఉన్నటువంటి ఒక ప్రాంతం. ఈ ప్రాంతాన్ని ముసల్మానులు హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో అనగా హిజ్రి 12వ సం॥లో జయించారు.

**(ముఅజముల్ బల్దాన్, సంపుటి 4, పేజి 199)**

మొత్తానికి ఈ యుద్ధంను గూర్చిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బిషర్ బిన్ సఅద్ రజికు 30 అన్సార్‌లను అప్పగిస్తూ ఫిదఖ్‌లోని బనూ ముర్ర ప్రజలవైపు సాగనంపారు. ఫిదఖ్ మదీనా నుండి 6 రాత్రుల దూరంలో, ఖైబర్‌కు సమీపంలో ఉంటుంది. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ప్రజలు ఇస్లాంకు వ్యతిరేకమగా కుట్రలు పన్నుతున్నారనే సమాచారం అందిన తరువాతనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాటిని అణిచివేయడానికి యుద్ధ బృంధాలను పంపేవారు. మొత్తానికి అనుచరులు బయలుదేరినారు. మేకల కాపరులు ఎదురు పడినందున బనూ ముర్ర వారిని గూర్చి అడుగగా, ముర్ర ప్రజలు వారి చెలిమల వద్ద కాకుండా వారి లోతట్టు ప్రాంతాల వద్ద ఉన్నట్లుగా తెలిసింది. అందువలన అనుచరులు వారి మేకలను, గొర్రెలను తీసుకోని మదీనాకు బయలుదేరినారు. ఇంతలోనే ముర్ర తెగవారి కాపలాదారుడు గట్టిగా అరిచాడు. దూరంలో ఉన్నవారికి తెలియజేశాడు. అనగా ముసల్మానులు వచ్చి మన మేకలను గొర్రెలను తీసుకవెళ్ళుతున్నారని అరిచాడు. అందువలన ముర్ర ప్రజలు తమ ప్రాంతానికి తిరిగి వచ్చారు. అప్పటికే రాత్రి వేళ అయ్యింది. ముసల్మానులు మరియు ముర్రా ప్రజలు ఎదురుపడ్డారు. వారు ముసల్మానులపై పెద్ద సైన్యంగా దాడి ప్రారంభించారు. రాత్రి మొత్తం అనుచరులు బాణాలతో యుద్ధం చేశారు. ఈ క్రమంలో అనుచరులు బాణాలు అయిపోయాయి. ఉదయం వేళ ముర్ర తెగ ప్రజలు మరల ముసల్మానులపై దాడి చేశారు. హజ్రత్ బిషర్ రజి సహచరులను హతమార్చినారు. హజ్రత్ బిషర్ రజి శత్రువులతో భీకరముగా పోరాడినారు. చివరకి గాయపడి క్రింద పడిపోయారు. వారి అరికాలుకు గాయమైనది. కావున బిషర్ రజి మృతి చెందాడని వారు భావించారు. అందువలన ముర్ర ప్రజలు తమమేకలను, గొర్రెలను తీసుకోని తిరిగి వెళ్ళిపోయారు. ముసల్మానులు ఆధీనపర్చుకున్న సామాగ్రిని వారు ముసల్మానులందరిని హతమార్చి తమ సామాగ్రిని తీసుకోని వెనుదిరిగిపోయారు. రాత్రి మొత్తం హజ్రత్ బిషర్ రజి వీరుల మృతదేహాలలోనే పడి ఉన్నారు. వారు ధైర్యం తెచ్చుకొని స్వయముగా నిలబడి పోయారు. ఆపై ఫిదఖ్‌కు వెళ్ళారు. అక్కడ కొన్ని రోజుల పాటు యూదుల వద్ద ఉన్నారు. గాయం పూర్తిగా తగ్గిపోయినా తరువాత మదీనాకు తిరిగి వచ్చారు.

**(షరఅ జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా సంపుటి 3, పేజి 305-306, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఫ్రాంగ్ సీరత్ పేజి 225, జవార్ అకాడమి)(దాయిరే మాఅరిఫ్ సంపుటి 8, పేజి 474, బజమే ఇఖ్బాల్ లాహోర్)**

మరొక యుద్ధ ప్రస్తావన గలదు. హజ్రత్ గాలిబ్ బిన్ అబ్దుల్లాహ్ లైసి గారిని మైఫా ప్రాంతానికి పంపించడం జరిగింది. ఈ యుద్ధం హిజ్రి 7వ సం॥ రమజాన్ మాసంలో జరిగింది. **(సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 6, పేజి 133, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

హజ్రత్ గాలిబ్ బిన్ అబ్దుల్లాహ్ లైసీ హిజాజ్ ప్రాంతానికి చెందినవారు. మక్కా విజయ సందర్భములో కూడ ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని మక్కా విజయయంనకు పూర్వము గూడాచారిగా పంపించారు. వీరు హజ్రత్ ముఆవియా రజి గారి కాలంలో కారసాన్ ప్రాంతానికి గవర్నర్‌గా పనిచేశారు. ఒక కథనము ప్రకారం వీరు ఖాదిసియా యుద్ధంలో కూడ పాల్గొన్నారు.

**(ఉసదుల్ ఘాబా సంపుటి 41, పేజి 321, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(అల్ అసాబా ఫిత్తమీజుస్సహాబ రజి, సంపుటి 5, పేజి 243, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఇబ్నే సఅద్ ఇలా పేర్కొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ గాలిబ్ రజిను ఉవాల్ మరియు అబ్దేబిన్ సఅలుబా తెగల వైపు పంపించారు. ఈ తెగలు మైఫా ప్రాంతంలో నివాసం ఉండేవి. ఈ ప్రాంతం నజద్ ప్రకారంగా చూసినచో మదీనా నుండి 96 మైళ్ళ దూరంలో ఉంటుంది. ఉవాల్ మరియు అబ్దే బిన్ సఅలుబా తెగల వారు రహస్యముగా ముసల్మానులకు వ్యతిరేకముగా దుష్ప్రచారములు చేస్తూ, అహ్‌జాబ్ వంటి అతి భయంకరమైన మరొక యుద్ధాన్ని సిద్ధం చేయుటకు, అకస్మాత్తుగా ముసల్మానులపై దాడి చేయుటకు ప్రజలను ఏకం చేసేవారు. ఇబ్నే హష్షామ్ మాత్రం హజ్రత్ గాలిబ్ బిన్ అబ్దుల్లాహ్ లైసీని కూఫా ప్రక్కన ఉన్నటు వంటి ముర్రా ప్రాంతానికి పంపినట్లుగా పేర్కొన్నారు. ఇమాం బుఖారి రహ్మ గారు ఈ యుద్ధాన్ని ఆధారం చేసుకోని ఒక భాగానికి " బఅసున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం ఉసామతబ్న జైదీన్ ఇలల్ హురుఖాతి మిన్ జుహైనత " గా శీర్షికను పెట్టారు. అనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉసామ బిన్ జైద్ రజిను జుహైనాలోని హుర్‌ఖాత్ తెగల వైపు పంపించారు. దీని ద్వారా ఈ యుద్ధానికి సైనాధ్యక్షుడిగా హజ్రత్ ఉసామ బిన్ జైద్ రజి కొనసాగారని తెలుస్తుంది. కాని బుఖారి విశ్లేషకులు అల్లామా ఇబ్నే హజర్ గారు బుఖారి విశ్లేషణలో హజ్రత్ ఉసామా బిన్ జైద్ గారి ఆయా పదాలతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హురఖాత్ తెగ వైపు మమ్ములను పంపించారు అని అర్థమవుతుందని పేర్కొన్నారు. వారు ఆ యుద్ధానికి సైన్యాధ్యక్షుడిగా కొనసాగారనే ఆధారం ఎక్కడ నిరూపించబడలేదు. పైగా ఉసామ బిన్ జైద్ రజిను వారి తండ్రి జైద్ రజి మౌతా యుద్ధంలో వీరమరణం పొందుటకు ముందే సైన్యాధ్యక్షుడిగా నియమించినట్లు ఆధారాలు లేవు. కావున ఆ సమయంలో వారిని సైన్యాధ్యక్షుడిగా నియమించినట్లు నిరూపించబడడం లేదు. అందుకే ముఘాజి ప్రస్తావనకు ఎక్కువ ప్రాధాన్యత గలదు. కావున ఈ యుద్ధానికి సైన్యాధ్యక్షుడు హజ్రత్ గాలిబ్ బిన్ అబ్దుల్లాహ్ లైసీ అనే ఎక్కువగా, నమ్మకముగా పేర్కొనడం జరుగుతుంది.

ఏది ఏమైనప్పటికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ గాలిబ్ రజిను 130 మంది అనుచరులతో పంపించారు. వీరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వతంత్ర బానిస హజ్రత్ యసార్ రజి గైడ్‌గా కొనసాగారు. ముసల్మానులు ఒక్కసారిగా వారిపై దాడి చేశారు. వారి నివాసాల మధ్య వరకు చేరుకున్నారు. ముసల్మానులకు వ్యతిరేకముగా పోరాడిన శత్రువులు మరణించారు. యుద్ధ సంపదగా మేకలను, గొర్రెలను తీసుకోని మదీనాకు తిరిగి వచ్చారు. ఎవరిని కూడ ఖైది చేయలేదు. **(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పేజి 91, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఫ్రాంగ్ సీరత్, పేజి 56, జవార్ అకాడమీ)(ఘజ్వాత్ వసరాయా పేజి 396 ఫరీదియ పబ్లిషర్ సాహెవాల్)(సీరతున్నబియ్యతు లి ఇబ్నే హష్షామ్, పేజి 879, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఫతఉల్ బారి సంపుటి 7, పేజి 659 ఆరామ్ బాఘ్ కరాచి) (సహి బుఖారి కితాబుల్ ముఘాజి బాబ్ బఅసున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం ఉసామతబ్న జైదీన్ ఇలల్ హురుఖాతి మన్ ముహైనత)**

ఇబ్నే సఅద్ ఇలా పేర్కొన్నారు. ఈ యుద్ధంలోనే హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజి మిర్‌దాస్ బిన్ నుహైకను లా ఇలాహా ఇల్లల్లాహు చదివిన తరువాత కూడ హతమార్చినాడు. **(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 6, పేజి 133, 140, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పేజి 91, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

బుఖారిలో ఈ ఘటనకు చెందిన వివరాలు ఈ విధముగా గలవు. హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజియల్లాహు అన్‌హు గారు ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను హుర్‌ఖా తెగ వైపు పంపారు. మేము ఉదయం వరకు వారి వద్దకు చేరుకున్నాము. మేము వారిని ఓడించాము. నేను మరియు అన్సార్‌లలో ఒక వ్యక్తి శత్రువులకు చెందిన ఒక వ్యక్తిని వెంబడించాము. మేము అతనిపై ఆధిపత్యం సాధించిన తరువాత అతడు లా ఇలాహా ఇల్లల్లాహు పఠించాడు. అందుకు ఆ అన్సార్ యువకుడు ఆగిపోయాడు. కాని నేను నా భర్చిని అతని శరీరంలోకి దించాను. తద్వారా అతడు మరణించాడు. ఆ తరువాత మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్న తరువాత ఈ విషయం హుజూర్ (స)కు తెలిసింది. హుజూర్ (స) ఇలా అన్నారు. ఓ ఉసామా! అతడు లా ఇలాహా ఇల్లల్లాహు పఠించిన తరువాత కూడ నీవు అతనిని హత్య చేశావా?. అందుకు నేను అతడు తనను తాను కాపాడుకోవడం కోసం అలా చదివాడు అని సమాధానం ఇచ్చాను. అయినా కూడ హుజూర్ (స) ఆ పదాన్నే అనగా నీవు అతనిని చంపివేశావా? అని చాలా సార్లు ఉచ్చరించారు. అందువలన బహుశా నేను ఆ రోజు కంటే ముందు ముసల్మానుడిని కాకపోయినచో ఎంత బాగుండునో అని ఆలోచించాను. **(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ బఅసన్నబియ్యి (స) ఉసామా..... హదీస్ 4269)**

ఈ కథనమును ముస్లింలో ఈ విధముగా పొందుపర్చడం జరిగింది. అఫలా షఖఖ్‌త అన్ ఖల్‌బిహి హత్తా తఅలమ అఖాలహా అమ్ లా? అనగా అతడు మనస్ఫూర్తిగా చదివాడా? లేదా? అని నీవు అతని గుండెను చీల్చి చూడ నుంటివి కదా!. హుజూర్ (స) నా ముందు ఈ వాక్యమును పదే పదే ఉచ్చరించారు.

అందువలన ఈ రోజు కంటే ముందు నేను ముసల్మానుడిని కానిచో ఎంత బాగుండునో అని అనిపించింది. **(సహీ ముస్లిం,కితాబుల్ ఈమాన్, అనువాదం. సంపుటి 1, పేజి 88)**

కాని నేటి మౌల్వీలు అహ్మదీయుల గుండెలను చీల్చి చూసినట్లు ఉన్నారు. అందుకే అహ్మదీయులను హతమార్చడం, దౌర్జన్యం చేయడం సమంజసంగా భావిస్తున్నారు. అల్లాహ్ తాలా వీరిని పట్టుకొని శిక్షించుగాకా!.

మరొక కథనములో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మిర్దాస్ కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించమని ఆదేశించారు. అంతేగాకా వారి ధనమును తిరిగి వారికి ఇవ్వమని కూడ ఆదేశించారు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 6, పేజి 193, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం లా ఇలాహా ఇల్లల్లాహు చదివిన వ్యక్తి కుటుంబ సభ్యులకు, నిజానికి అతడు అంతకు ముందు యుద్ధం చేసినప్పటికి , చివరిలో లా ఇలాహా ఇల్లల్లాహు చదివినందున హుజూర్ (స) హత్య పరిహారం ను చెల్లించమని మరియు అతని నుండి సేకరించిన ధనమును తిరిగి అతని కుటుంబ సభ్యులకు చెల్లించమని ఆదేశించారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఘటనను ఈ విధముగా పేర్కొన్నారు. ఇలా వ్రాసారు. " ధర్మశాస్త్ర పాలన ఎల్లప్పుడు బాహ్యచర్యలను అనుసరించి ఉండాలని ఆశించేవారు. " అనగా బాహ్యముగా ఆచరించే పనుల దృష్ట్యా ధర్మశాస్త్ర ఆదేశాలను ఆచరించవలెను. అంతేగాని మనస్సులోని ఆలోచనలను బట్టి కాదు. "ఒకసారి ఒక యుద్ధానికి కొంత మంది అనుచరులు వెళ్ళారు. మార్గమధ్యలో ఒక అన్యారాధుడు వారికి ఎదురైనాడు. అతడు అడివిలో అక్కడ ఇక్కడ దాచుకుంటూ ఉన్నాడు. ఎప్పుడైన ఒంటరి ముసల్మానుడు ఎవరైన కనిపించినచో అతనిపై దాడి చేసి అతనిని హతమార్చేవాడు. కావున ఉసామా బిన్ జైద్ రజి అతనిని వెంబడించారు. కొంత దూరం వెళ్ళిన తరువాత అతడిని పట్టుకున్నారు. అతనిని చంపడానికి ఖడ్గమును ఎత్తినప్పుడు, ఆ అన్యారాధుడు ఇప్పుడు నేను నిస్సహాయ స్థితిలో ఉన్నాను అని భావించి లా ఇల్లాహ్ ఇల్లల్లాహు అని చదివాడు. దాని అర్థం ఇప్పుడు నేను ముసల్మానుడిని అయ్యాను. కాని ఉసామా రజి అతని ఈ పఠనాన్ని పట్టించుకోకుండానే అతడిని చంపివేశారు. ఆ తరువాత ఒక వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ యుద్ధంను గూర్చిన సమాచారం అందించుటకు మదీనాకు చేరుకున్నప్పుడు అతడు యుద్ధానికి చెందిన అన్ని వివరాలను వివరిస్తూ ఈ ఘటనను కూడ తెలియజేశాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉసామా రజిను పిలిపించి, ఇలా అడిగారు. నీవు అతడిని చంపివేశావా?. అందుకు వారు (రజి) అవును అని సమాధానం ఇచ్చారు. హుజూర్ (స) ఇలా అడిగారు. ప్రళయ దినమున ఆ లా ఇలాహా ఇల్లలాహు నీకు వ్యతిరేకముగా సాక్ష్యము ఇచ్చినప్పుడు నీవు ఏమి చేస్తావు?. నేను ముందుగా తెల్పినట్లుగా నేటి మౌల్వీలు వారి చెంచాలు పాకిస్తాన్‌లో ఉంటూ స్వర్గములోకి ప్రవేశించే మాటలు చెబుతూ అహ్మదీయులను చంపినచో స్వర్గానికి వెళ్ళుతారని రెచ్చగొడుతుంటారు. కాని వారి ఈ చర్యలే వారిని అల్లాహ్ ఆగ్రహానికి గురి చేస్తున్నాయనే విషయం వారికి తెలియడం లేదు. ఏదో ఒకరోజున తప్పకుండా వారు అల్లాహ్ శిక్షకు గురి అవుతారు.

మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. " అనగా ఆ వ్యక్తి లా ఇలాహా ఇల్లల్లాహు పఠించిన తరువాత నీవు అతనిని ఎందుకు చంపావు? అని అల్లాహ్ తాలా అడిగినచో ఏం చేయగలవు. నిజానికి అతడు హంతకుడే. కాని అతడు ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు. కదా!. అందుకు హజ్రత్ ఉసామా రజి చాలా సార్లు ఓ రసూలుల్లాహ్! అతడు భయంతోనే ఆ కలిమాను చదివి విశ్వాసాన్ని తెలిపాడు అని సమాధానం ఇచ్చాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. అతడు నిజంగా పలికాడా? లేదా? అని అతని గుండెను చీల్చి చూడనుంటివికదా!. ఆ తరువాత హుజూర్ (స) ప్రళయ దినమున ఈ లా ఇలాహా ఇల్లల్లాహుయే నీ ఎదురుగా నిలబడినచో నీవు ఏమని సమాధానం ఇవ్వగలవు అని పదే పదే ఉచ్చరిస్తూ అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఉసామా రజి ఇలా తెలిపారు. ఆ సమయంలో నా మనస్సులో ఒక ఆలోచన వచ్చింది. ఆదేమనగా, బహుశా నేను ఈ రోజే ఇస్లాంను స్వీకరించినచో ఎంత బాగుండునో?. నా నుండి ఇలాంటి తప్పు జరిగి ఉండేది కాదు కదా!. **(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్ , అన్వారుల్ ఉలూమ్. సంపుటి 20, పేజి 415-416)**

మరల మరొక యుద్ధం ప్రస్తావన గలదు. హజ్రత్ బషీర్ బిన్ సఅద్ రజి . వీరిని యుమన్ మ రియు జబార్ తెగల వైపు పంపించడం జరిగింది. ఈ యుద్ధం కూడ హిజ్రి 7వ సం॥ షవ్వాల్ మాసంలో జరిగింది. యుమన్ మరియు జబార్ తెగల ప్రజలు ఫదక్ మరియు వాదిఉల్ ఖురా మధ్యలో ఖైబర్‌కు సమీపంలో బనూ ఘత్ఫాన్ ప్రాంతంలో ఉంటుంది. ఘత్ఫాన్‌కు చెందిన కొంత మంది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా ఏకమవుతున్నట్లుగా మరియు ఉయయినా బిన్ హిస్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా వారికి సహాయం అందిస్తానని వాగ్దానం చేసినట్లుగా సమాచారం అందినది.

**(షరహ జర్కాని అలల్ మవాహిబ్, సంపుటి 3, పేజి 310, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పేజి 402-403, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సమాచారాన్ని హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలకు వినిపించారు. అందుకు వారు హజ్రత్ బషీర్ బిన్ సఅద్ రజిను పంపుటకు సలహా ఇచ్చారు. **(ఇమ్తిఅల్ అస్మా సంపుటి 1, పేజి 330, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బషీర్ బిన్ సఅద్ రజిను పిలిపించారు. వారి కోసం ఒక పతాకంను సిద్ధం చేయించారు. వారితో పాటు 300ల మంది అనుచరులను పంపించారు. ఈ అనుచరులందరు రాత్రివేళ ప్రయాణించేవారు, పగటి వేళ దాచుకునేవారు. చివరికి జబార్ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ కాపరులు తమ పశువులను మేపుతున్నారు. వారు ముసల్మానులను చూసి అక్కడి నుండి పారిపోయారు. ఆపై ఘత్ఫాన్ ప్రజలకు విషయాన్ని అందించారు. వారు ఈ వార్త వినడంతోనే తమ ఆస్తులను, పశువులను వదిలి తమ నగరాల పై భాగాల వైపు పరుగులు తీస్తూ పారిపోయారు. అన్నింటిని అక్కడే వదిలి వేశారు. వారిలో కేవలం ఇద్దరు వ్యక్తులు మాత్రమే పట్టుబడ్డారు. కావున వారిని బంధించారు. అనుచరులు మేకలను, గొర్రెలను, ఒంటెలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఖైదీలను కూడ వెంటతీసుకోని మదీనాకు తిరిగి వచ్చారు. ఇక్కడికి వచ్చిన తరువాత ఆ ఇరువురు ఖైదీలు కూడ ఇస్లాంను స్వీకరించారు. అందువలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వారి ప్రాంతాలకు తిరిగి వెళ్ళిపొమ్మని విడిచిపెట్టారు. **(సీరత్ హలబియా, సంపుటి 3, పేజి 264, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 8, పేజి 514, దారుస్సలాం)**

ఉమ్రతుల్ ఖజాకు చెందిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉమ్రా (మక్కా సందర్శన)ను హిజ్రి 7వ సం॥ జుల్ ఖాయిదా మాసంలో అనగా ఫిబ్రవరి 629వ సం॥లో చేసినట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 7వ సం॥ జుల్ ఖాయిదా మాసంలో ఉమ్రతుల్ ఖజా కొరకు బయలు దేరినారు.

ఈ మాసంలోనే గత సంవత్సరం మక్కా వాసులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉమ్రా చేయకుండా అడ్డుకున్నారు. హుదైబియా ప్రాంతం నుండే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వచ్చారు. కావున ఆ ఉమ్రాను పూర్తి చేయడం కోసం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బయలుదేరినారు.

బుఖారి విశ్లేషకులు అల్లామా ఇబ్నే హజర్ గారు ఈ యాత్రకు అనేక పేర్లు పెట్టారు. ఘజ్వతుల్ ఖజా, ఉమ్రతుల్ ఖజాయ్య, ఉమ్ర-ఏ- సులహ్, ఉమ్రతుల్ ఖిసాస్, అదే విధముగా ఈ ఉమ్రాకు ఘజ్వతుల్ అమ్న్ అని పేర్లు పెట్టారు. ఈ యాత్రకు ఉమ్రతుల్ ఖిసాస్ అని పేరు పెట్టడానికి గల కారణం మక్కాకు చెందిన అన్యారాధులు హిజ్రి 6వ సం॥లో పవిత్ర మాసమైన జుల్ ఖాయిదాలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉమ్రా చేయకుండా అడ్డుకున్నారు. అందువలన హుజూర్ (స) ముందుగా అట్టి బాకి పడిన ఉమ్రాను పూర్తి చేయు ఉద్దేశంతో బయలుదేరినారు. హిజ్రి 7వ సం॥ జుల్ ఖాయిదా మాసంలో పవిత్రమైన మస్జిద్‌లోకి ప్రవేశించారు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా తెలిపారు. ఈ ఘటనను గూర్చియే అష్షహ్రుల్ హారాము బిష్షహ్రిల్ హరామి వల్ హుర్‌మాతు ఖిసాసున్ (బఖరహ్:195) అనే సూక్తి అవతరించింది. అనగా గౌరవ ప్రదమైన మాసంనకు బదులుగా గౌరవ ప్రదమైన మాసం. అదే విధముగా అన్ని పవిత్రమైన వస్తువులను అవమానించినందుకు కూడ ప్రతీకారం తీర్చుకోబడును.

ఇబ్నే హష్షామ్ ఇలా తెలిపారు. మదీనాలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉవైఫ్ బిన్ అజ్‌బత్ దీలీని తమ ప్రతినిధిగా నియమించారు. ఇబ్నే సఅద్ ప్రకారంగా హుజూర్ (స) హజ్రత్ అబూ రుహమ్ ఘిఫ్ఫారీని తమ ప్రతినిధిగా నియమించారు అని పేర్కొన్నారు.

ఉమ్రా కోసం బయలు దేరిన వివరాలు ఈ విధముగా గలవు. ఈ ఉమ్రాలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తో పాటు 2000ల మంది అనుచరులు పాల్గొన్నారు. బయలు దేరుటకు ముందు ప్రవక్త (స) ఇలా తెలిపారు. హుదేబియా సమయంలో ఉన్నటు వంటి ప్రతి ఒక్కరు ఈ ఉమ్రాలో పాల్గొనాలి. కావున హుదేబియా సమయంలో ఉన్నటు వంటి అనుచరులందరిలో ఆం ఖైబర్ యుద్ధంలో వీరమరణం పొందినవారు, సహజ మరణాన్ని పొందిన వారు తప్ప మిగిలిన వారందరు ఈ ఉమ్రాలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో

కలిసి బయలు దేరినారు. వారు కాకుండా ప్రవక్త (స)తో పాటు హుదేబియా సమయంలో లేని అనుచరులు కూడ బయలుదేరినారు. ప్రవక్త (స)తో పాటు ఖుర్బానికి చెందిన 60 ఒంటెలు కూడ ఉన్నాయి. ప్రవక్త (స) ఆ జంతువులన్నింటి మెడలో దండలు వేశారు. ఆ ఒంటెల పర్యవేక్షణ కోసం హజ్రత్ నాజియ బిన్ జున్దుబ్ రజిను నియమించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి 6 నుండి 7 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి జుల్ హులైఫా ప్రాంతానికి చేరుకున్న తరువాత ముందు జాగ్రత కోసం 100 మంది అశ్వకదళసభ్యులను ముందుకు పంపారు. వారిపై హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మా రజిను నాయకుడిగా నియమించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రయాణంలో తమతో పాటు కవచాలను, ఆయుధాలను, ఇనుప శిరోధారములను, భర్చీలను తీసుకవెళ్ళారు. ప్రవక్త (స) ఆయుధాలను కూడ ముందే పంపించారు. వాటి పర్యవేక్షణ కోసం హజ్రత్ బషీర్ బిన్ సఅద్ రజిను నియమించారు. **(సీరత్ ఇబ్నేహిషామ్, పేజీ 717, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(అత్తబ్ఖాతుల్ కుబ్రా ఇబ్నే సఅద్ సంపుటి 2, పేజి 92, సంపుటి 3, పేజ 403, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 838)(పతహుల్ బారి సంపుటి 7, పేజి 636, ఆరామ్ బాఘ్ కరాచి)(సీరతుల్ హలబియా సంపుటి 3, పేజి 90 దారుల్ కుతుబుం ఇల్మియత్ బీరూట్)(ఫ్రాంగ్ సీరత్ పేజి 105, జవార్ అకాడమీ )**

ఇక్కడ, ప్రశ్న తలెత్తుతుంది: ఒక ఒప్పందం ఇప్పటికే అమలులో ఉన్నందున, ఉమ్రా సమయంలో ఆయుధాలను తీసుకెళ్లవలసిన అవసరం ఏమిటి?

ఖురైష్‌లు తొడుగులు వేసిన కత్తులు తప్ప మిగతా ఆయుధాలను నిషేధించారని దైవ ప్రవక్తకు గుర్తు చేశారు. దీనికి ప్రతిస్పందనగా, పవిత్ర ఆవరణలోకి ఆయుధాలతో ప్రవేశించబోమని ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం స్పష్టం చేశారు. ఖురైష్‌లను విశ్వసించలేము కాబట్టి, ద్రోహం జరగకుండా ముందు జాగ్రత్తగా ఆయుధాలు మక్కా వెలుపల దగ్గరగా ఉంటాయి. వారు ఏ అవకాశంలోనైనా దాడి చేయవచ్చు. ముహమ్మద్ బిన్ మస్లమ రజి మరియు అతని గుర్రపు సైనికులు మర్రుల్-జహ్రాన్ చేరుకున్నప్పుడు, వారు ఖురైష్ నుండి కొంతమంది వ్యక్తులను ఎదుర్కొన్నారు మరియు మరుసటి రోజు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఆ ప్రదేశానికి వస్తారని వారికి తెలియజేశారు. ఈ ప్రజలు ఈ వార్త విన్న మిగిలిన ఖురైష్‌లకు దీని గురించి తెలియజేశారు, వారు ఈ వార్త విన్నప్పుడు భయపడ్డారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మర్రుల్-జహ్రాన్‌కు చేరుకున్నప్పుడు, వారు అన్ని ఆయుధాలను మక్కా నుండి ఎనిమిది మైళ్ల దూరంలో ఉన్న యజాజ్‌కు పంపారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం యుద్ధానికి ఆయుధాలు మరియు సామాగ్రితో మక్కాకు వస్తున్నారని తెలుసుకున్న మక్కా అవిశ్వాసులు తీవ్ర ఆందోళన చెంది, మర్రుల్-జహ్రాన్‌లో దర్యాప్తు చేయడానికి ఒక ప్రతినిధి బృందాన్ని పంపారు.

ఖురైష్‌ల ప్రతినిధి మిక్రాజ్ బిన్ హాఫ్స్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంను ఉద్దేశించి, "ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మీరు ఒప్పందాన్ని ఉల్లంఘించడాన్ని మేము ఎప్పుడూ చూడలేదు." ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఆయనకు భరోసా ఇస్తూ, "మా ఒప్పందం ప్రకారం మేము మక్కాలోకి నిరాయుధంగా ప్రవేశిస్తాము" అని అన్నారు. ఇది విన్న అవిశ్వాసులు ధైర్యంగా ఉన్నారు. అప్పుడు మిక్రాజ్ ఇలా అన్నాడు, "ఇందుకే మేము మిమ్మల్ని ధర్మం మరియు విశ్వాసం యొక్క ఉదాహరణగా భావిస్తున్నాము." అతను అవిశ్వాసియైనప్పటికీ, అతను దీనిని అంగీకరించాడు. హజ్రత్ బషీర్ బిన్ సఅద్ రజి ఆధ్వర్యంలో సహచరుల బృందాన్ని ఆయుధాలను కాపాడటానికి నియమించారు మరియు ఒప్పందం ప్రకారం, కత్తులు మాత్రమే మక్కాలోకి తీసుకెళ్లబడ్డాయి. తన సహచరులతో కలిసి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తల్బియా (ముస్లిం యాత్రికులు లేదా 'ఉమ్రా' చేసేవారు చదివే ప్రార్థన) పఠిస్తూ హరామ్ వైపు వెళ్లారు. బలి జంతువులను కాబా మసీదు నుండి అర మైలు దూరంలో ఉన్న జీ తువా వైపు పంపారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తన ఒంటె అయిన కస్వాపై మక్కాలోకి ప్రవేశించారు, ఇది కాబా నుండి ఒకటిన్నర మైలు దూరంలో ఉన్న ముహస్సాబ్ లోయకు సమీపంలో ఉన్న ఒక పర్వతం, హజూన్ దిశ నుండి సమీపించింది. **(సిరాతుల్-హలబియా, వాల్యూమ్. 3, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, పేజీలు. 90-91బీ ఫుర్హాంగ్-ఎ-సిరాత్, జవార్ అకాడమీ, పేజీలు. 105 మరియు 180బీ దైరా-ఎ-మా'ఆరిఫ్, వాల్యూమ్. 8, బాజ్మ్ ఇక్బాల్ లాహోర్, పేజీలు. 485-487బీ ము'జామ్-ఉల్-బుల్దాన్, అల్-ఫైసల్ ఉర్దూ బజార్ లాహోర్, పేజీలు. 357)**

ఈ ఉమ్రత్ అల్-ఖజా సమయంలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మక్కాలోకి ప్రవేశించారని హజ్రత్ అనస్ రజి వివరించారు, హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజి హుజూర్ (స) ముందు నడుస్తూ, "ఓ అవిశ్వాసుల వారసులారా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం కోసం మార్గం సుగమం చేయండి. ఈ రోజు, మేము మీ తలలను నరికివేసి, స్నేహితులు ఒకరినొకరు మరచిపోయేలా చేసే దెబ్బలు కొడతాము." అని అన్నాడు. హజ్రత్ ఉమర్ రజి అతనిని మందలిస్తూ, "ఓ ఇబ్న్ రవాహ్, దైవ ప్రవక్త సమక్షంలో మరియు పవిత్ర ఆవరణలో మీరు అలాంటి కవిత్వాన్ని ఎలా పఠించగలరు. ఇది తప్పు." అని అన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం జోక్యం చేసుకుని, "ఓ ఉమర్, అతన్ని వదిలేయండి అతని మాటలు బాణాల కంటే లోతుగా గుచ్చుతాయి" అని అన్నారు. **(జామి అత్-తిర్మిధి, అబ్వాబ్-ఉల్-అదాబ్, హదీస్ 2847)** ఇది ఒక కథనం ప్రకారం.

మరొక కథనములో ఇలా గలదు. హజ్రత్ ఉమర్ రజి అబ్దుల్లా బిన్ రవాహ్ రజిను ఆపడానికి ప్రయత్నించినప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, "ఓ ఉమర్, అతను ఏమి చెబుతున్నాడో నేను వింటున్నాను" అని అన్నారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి మౌనం వహించారు, మరియు దైవ ప్రవక్త అబ్దుల్లా బిన్ రవహ రజికు అటువంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకుండా, ఇలా పఠించమని ఆదేశించాడు: లా ఇలాహ ఇల్లల్లాహు వహదహు నసర అబ్దుహు వ అఅజ్జ జున్దహు వ హజమల్ అహ్జాబ వహదహు. "అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరు, అతను ఒంటరిగా ఉన్నాడు, అతను తన సేవకుడికి సహాయం చేసాడు మరియు అతని సైన్యాన్ని గౌరవించాడు మరియు అన్ని వర్గాలను తనంతట తానుగా ఓడించాడు." **(షార్హ్ అల్-జుర్కానీ, వాల్యూమ్. 3, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, పేజీ. 320)**

హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి ఈ సంఘటనను తన సొంత మాటలలో వర్ణించారు, "మక్కా నుండి కొంత దూరంలో ఉన్న మర్రుల్-జహ్రాన్ చేరుకున్న తర్వాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఒప్పందం ప్రకారం అక్కడ అన్ని భారీ ఆయుధాలు మరియు కవచాలను సేకరించారు, తన సహచరులతో పాటు కవచం చేసిన కత్తులతో మాత్రమే మక్కాలోకి ప్రవేశించారు. ఏడు సంవత్సరాల బహిష్కరణ తర్వాత మక్కాకు తిరిగి రావడం చిన్న విషయం కాదు. మక్కాలో వారు అనుభవించిన సుదీర్ఘ హింసను గుర్తుచేసుకుంటూ వారి హృదయాలు రక్తం కారుతున్నాయి, అదే సమయంలో కాబా యొక్క తవాఫ్ ప్రదక్షిణ చేయడానికి వారికి మరోసారి అవకాశం ఇవ్వడంలో సర్వశక్తిమంతుడైన దేవుని దయను చూసి ఆనందిస్తున్నారు. ముస్లింలు దగ్గరకు వస్తున్నప్పుడు మక్కా ప్రజలు పర్వత శిఖరాల నుండి చూశారు, వారు మక్కాకు తిరిగి రావడానికి వీలు కల్పించినది దేవుడే అని నిరూపించాలని కోరుకున్నారు. అబ్దుల్లా బిన్ రవాహ రజి యుద్ధకాల కవిత్వం చెప్పడం ప్రారంభించాడు, కానీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అతన్ని ఆపి, బదులుగా ఇలా ప్రకటించమని ఆదేశించారు, 'దేవుడు తప్ప ఆరాధనకు అర్హుడు మరెవరూ లేరు, ఆయన మాత్రమే తన దూతకు సహాయం చేసాడు, విశ్వాసులను అవమానం నుండి పైకి లేపాడు మరియు వారి శత్రువులను వారి ముందు నుండి చెదరగొట్టాడు.'" **(దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలం, వాల్యూమ్. 20, పేజీ. 329)**

హజ్రత్ ఇబ్న్ అబీ ఔఫా రజి ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఈ 'ఉమ్రా' చేస్తున్నప్పుడు, మేము మక్కాలోని యువ విగ్రహారాధకుల నుండి సంభావ్య హాని నుండి ప్రవక్త (స)ను రక్షించారు. మరో మాటలో చెప్పాలంటే, వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం దాడికి గురి కాకుండా ఉండుటకు కాపలా కాసారు. **(సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, హదీస్ 4255)**

ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మక్కాలోకి ప్రవేశించినప్పుడు, కొంతమంది అవిశ్వాసులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్న బలమైన శత్రుత్వం మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఆయన సహచరులు తవాఫ్ చేయడం చూసి భరించలేక పర్వతాలకు పైకి వెళ్ళిపోయారు. మరికొందరు దార్ అల్-నద్వా వద్ద తవాఫ్‌ను ఎగతాళిగా గమనించడానికి గుమిగూడి, "ఈ ముస్లింలు ఎలా తవాఫ్ చేస్తారు? వారి ఆకలి మరియు మదీనా జ్వరం వారిని బాగా బలహీనపరిచాయి" అని అన్నారు. దైవ ప్రవక్త మసీదు చేరుకున్న తర్వాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇజ్‌తిబా చేసారు. అంటే వారు తన కుడి భుజం మరియు చేయి కనిపించే విధంగా తన దుప్పటిని తనపైకి లాక్కున్నారు. అప్పుడు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా అన్నారు, "ఈ అవిశ్వాసుల ముందు తమ బలాన్ని ప్రదర్శించే వారిపై దేవుడు తన దయను ప్రసాదించుగాక." తరువాత, తన సహచరులతో కలిసి, దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం కాబా చుట్టూ ప్రదక్షిణ చేయడం ప్రారంభించారు. వారు తమ భుజాలను పూర్తిగా నిటారుగా కదిలిస్తూ మొదటి మూడు ప్రదక్షిణలు చేపట్టారు. వారు బలహీనులుగా భావించినప్పటికీ, వారు అస్సలు బలహీనులు కాదని వారు చూపించారు.

దీని గురించి బుఖారీలో ఒక కథనం ఉంది.హ(జ్రత్ ఇబ్న్ అబ్బాస్ రజి ఇలా పేర్కొన్నారు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఆయన సహచరులు వచ్చినప్పుడు అవిశ్వాసులు, "మదీనా జ్వరంతో బలహీనపడిన వ్యక్తులు మీ వద్దకు వస్తున్నారు" అని అన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సహచరులను పరిగెత్తుతూ మూడు ప్రదక్షిణలు చేయమని ఆదేశించారు, దీనిని అరబిక్‌లో "రామ్ల్" అని పిలుస్తారు. కాబా చుట్టూ ప్రదక్షిణ చేసే ప్రతి వ్యక్తి మొదటి మూడు ప్రదక్షిణలకు "రామ్ల్" చేస్తాడు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సహచరుల పట్ల దయ చూపారు మరియు అన్ని ప్రదక్షిణలకు పరుగెత్తమని వారికి సూచించలేదు.

హ(జ్రత్ ఇబ్న్ అబ్బాస్ రజి ఇలా పేర్కొన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవిశ్వాసులకు తన బలాన్ని చూపించడానికి అల్లాహ్ గృహం చుట్టూ మరియు సఫా మరియు మార్వా మధ్య ప్రదక్షిణలు చేశారు. మరొక కథనం ప్రకారం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తన జంతువుపై స్వారీ చేస్తూ సఫా మరియు మార్వా మధ్య "సయీ" చేసారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మరియు ముస్లింలు మార్వా సమీపంలో వారి త్యాగ జంతువులను బలి ఇచ్చారని గలదు. ఆ తరువాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొంతమంది సహచరులను యజాజ్‌కు పంపారు, అక్కడ ఆయుధాలను పర్యవేక్షించడానికి నియమించబడిన కొంతమంది సహచరులు ఉన్నారు, తద్వారా వారు పర్యవేక్షణ చేపట్టినచో అక్కడి వారు కూడ వచ్చి ఉమ్రా మరియు ఖుర్బానీ చేయగలరు. **(షర్హ్ అల్-జుర్కానీ, వాల్యూమ్. 3, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, పేజీ. 322బీ సిరత్ ఇబ్న్ హిషామ్, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, పేజీ. 717బీ లుఘత్-ఉల్-హదీత్, వాల్యూమ్. 2, పేజీ. 163బీ సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-హజ్, హదీత్ 1602బీ సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-హజ్, హదీత్ 1649)**

ఆయుధాల విధుల్లో ఉన్న వారిని 'ఉమ్రా' నిర్వహించడానికి పిలిపించారు మరియు వారి విధిని నిర్వర్తించడానికి కొంతమంది కొత్త వ్యక్తులను అక్కడికి పంపారు.

ఈ సందర్భంలో హ(జ్రత్ మైమున రజితో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం జరిగింది. దీని వివరాలు ఏమిటంటే, ఆ ప్రయాణంలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మైమున బింత్ హారిస్ రజిను వివాహం చేసుకున్నారు. ఈ వివాహానికి హ(జ్రత్ అబ్బాస్ రజి దోహదపడ్డారు. హ(జ్రత్ మైమున రజి తన వివాహ నిర్ణయాన్ని తన సోదరి హ(జ్రత్ ఉమ్ ఫజల్ కు తెలియ జేశారు. ఉమ్మే ఫజల్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం పిన్నాన్న హ(జ్రత్ అబ్బాస్ రజి గారి భార్య. ఆ నిర్ణయాన్ని హ(జ్రత్ ఉమ్ ఫజల్ రజి హ(జ్రత్ అబ్బాస్ రజికు అప్పగించారు. హ(జ్రత్ అబ్బాస్ రజి ఆ వివాహ్ ప్రస్తవనను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తో పరిష్కరించుకున్నారు మరియు హ(జ్రత్ మైమున రజి మెహర్ కోసం నాలుగు వందల దిర్హాములుగా నిర్ణయించబడింది. **(సిరత్ ఇబ్న్ హిషామ్, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, పేజీ. 718బీ అల్-తబాకత్ అల్-కుబ్రా, వాల్యూమ్. 8, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, పేజీ. 217)**

హ(జ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి ఈ విషయాన్ని గురించి ఈ క్రింది విధంగా ప్రస్తావించారు: "చాలా కాలంగా వితంతువుగా ఉన్న హ(జ్రత్ అబ్బాస్ రజి వదిన గారైన మైమున రజి మక్కాలో నివసించేవారు. హ(జ్రత్ అబ్బాస్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఆమె వివాహం చేసుకోవాలని తన కోరికను వ్యక్తం చేశారు మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అంగీకరించారు." **(దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 20, పేజీలు. 329-330)**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మూడు రోజులు మక్కాలో ఉన్నారు. మూడవ రోజు, ఖురైష్‌లు హువైతిబ్ బిన్ అబ్దుల్-ఉజ్జాను ఖురైష్‌లకు చెందిన మరికొందరితో పాటు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు పంపారు. ఒక కథనం ప్రకారం, ఖురైష్ ప్రతినిధి బృందం హ(జ్రత్ అలీ రజి వద్దకు వెళ్లి, తమరి బస చేయుకాలం పూర్తయిందని, ఇక తమరు బయలుదేరాలని చెప్పారు. దీనితో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా అన్నారు, ' మేము ఇంకా కొంత కాలం ఉంటే ఏమి నష్టం? నేను వివాహం చేసుకుంటున్నందున మేము ఇక్కడే మా వివాహానికి ఆహారం సిద్ధం చేస్తాము. మేము మిమ్మల్ని కూడా ఆహ్వానిస్తాము." ఖురైష్ వారు, "మీ ఆహ్వానం మాకు అవసరం లేదు" అని అన్నారు. దీనితో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు సహచరులు మక్కా నుండి బయలుదేరారు. ప్రవక్త (స) తన సేవకుడు అబూ రఫీని హ(జ్రత్ మైమున రజి వద్ద వదిలి వెళ్ళారు. అబూ రఫి హ(జ్రత్ మైమున రజిను మక్కా నుండి ఆరు, ఏడు మైళ్ల దూరంలో ఉన్న తన్'ఇమ్ సమీపంలోని ఒక పెద్ద లోయ అయిన సరీఫ్ అనే ప్రదేశంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంను కలవడానికి తీసుకెళ్లారు.

హ(జ్రత్ మైమున రజి పేరు బర్రా ఉండెను. కాని ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఆమె పేరును మైమునహ్ గా మార్చారు. హ(జ్రత్ మైమున రజితో జరిగిన వివాహం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి చివరి వివాహం. హ(జ్రత్ మైమున రజి హిజ్రి 51 వ సంIIలో సరీఫ్‌లో అనగా ఏ స్థలంలో వారి "అప్పగింతలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంతో " జరిగాయో ఆ ప్రాంతంలోనే మరణించారు. **(సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, హదీస్ 4251) (అల్-ఇసాబా, వాల్యూమ్. 8, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, పేజీలు 322 మరియు 324)( సిరాత్ ఇబ్న్ హిషామ్, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, పేజీలు 718) (ఫుర్హాంగ్-ఎ-సిరాత్, జవార్ అకాడమీ, పేజీలు 147)**

హ(జ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాశారు: "నాల్గవ రోజు, మక్కా వాసులు ఒప్పందం ప్రకారం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వెళ్ళిపోవాలని డిమాండ్ చేశారు. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వెంటనే సహచరులను మక్కా నుండి మదీనా వైపు బయలుదేరమని ఆదేశించారు. మక్కావాసుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, దైవ ప్రవక్త (స) కొత్తగా వివాహం చేసుకున్న మైమున రజిను కూడా మక్కాలోనే విడిచిపెట్టి, తరువాత వారు సామాగ్రిని తీసుకవచ్చే బృంధంతో వస్తారని ఆలోచించి, తమ సొంత స్వారీ జంతువును పవిత్ర మసీదు సరిహద్దుల నుండి వేగంగా పరుగెత్తించారు. మరియు సాయంత్రం వరకు, ప్రవక్త (స) శ్రీమతి మైమున రజిను అక్కడికి తీసుకువచ్చారు. మైమున రజి పవిత్ర ప్రవక్త (స) వద్దకు వెళ్ళారు. అడవిలోనే మరియు వారు తమ మొదటి రాత్రిని గడిపారు. **(దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 20, పేజీ. 330)**

ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంతో సహవాసం చేసిన ఆ శుభప్రదమైన స్థలం హ(జ్రత్ మైమున రజికు చాలా ప్రియమైనదిగా మారింది. అందుకే హ(జ్రత్ మైమున రజి తన వీలునామాలో తాను మరణించినప్పుడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గుడారం ఉన్న ప్రదేశంలోనే, తనను ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు తీసుకువచ్చిన ప్రదేశంలోనే ఖననం చేయాలని వ్యక్తం చేశారు. ఆమె హజ్ చేయడానికి వెళ్ళినప్పుడు, వారు మక్కాలో అనారోగ్యానికి గురైంది. కొన్ని రోజుల తర్వాత, వారు మక్కాలో మరణించదని ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారికి చెప్పినందున మక్కా బయటికి తీసుకెళ్లమని కోరింది. అందువల్ల, ప్రజలు వారిని మక్కా బయటికి తీసుకెళ్లారు మరియు విశ్వాసుల తల్లి హ(జ్రత్ మైమున రజి ఆత్మ వారి శరీరం నుండి బయలుదేరింది మరియు వారు మృతి చెందారు. ఆ విధంగా, వారి సంకల్పం ప్రకారం, వారిని అదే స్థలంలో ఖననం చేశారు. వారు మరణించే సమయానికి, వారికి 80 లేదా 81 సంవత్సరాలు. **(ఇమ్తా'ఉల్ అస్మా, వాల్యూమ్. 12, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, పేజీ. 212బీ ఫత్ అల్-బారి, వాల్యూమ్. 9, అరామ్ బాగ్ కరాచీ, పేజీ. 141బీ అల్-ముస్తాద్రక్ అలా అల్-సహిహైన్, వాల్యూమ్. 4, పేజీ. 398, హదీసులు 6936)**

ఈ ప్రయాణంలో, హ(జ్రత్ హంజా రజి కుమార్తెకు సంబంధించిన ఒక సంఘటన గురించి కూడా ప్రస్తావించబడింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మక్కా నుండి బయలుదేరబోతున్నప్పుడు, హ(జ్రత్ హంజా రజి కుమార్తె ప్రవక్త (స) వెనుక వచ్చి, "ఓ నా పిన్నాన్న!, ఓ నా పిన్నాన్న" అని పిలిచిందని హ(జ్రత్ బరా' రజి పేర్కొన్నారు. దీనితో, హ(జ్రత్ అలీ రజి ఆమె చేతిని పట్టుకుని హ(జ్రత్ ఫాతిమా రజితో తన పిన్నాన్న కుమార్తెను తీసుకెళ్లమని చెప్పింది. ఆమె ఆమెను తన స్వారీ జంతువుపై తీసుకెళ్లింది. హ(జ్రత్ అలీ రజి, హ(జ్రత్ జైద్ రజి మరియు హ(జ్రత్ జాఫర్ రజి ఆమె సంరక్షణ గురించి వాదించుకున్నారు. హ(జ్రత్ అలీ రజి ఇలా అన్నారు, "నేను ఆమెను తీసుకున్నాను, మరియు ఆమె నా పిన్నాన్న కుమార్తె." హ(జ్రత్ జాఫర్ రజి ఇలా అన్నారు, "ఆమె నా పిన్నాన్న కుమార్తె, మరియు ఆమె పిన్నమ్మ నా భార్య." హ(జ్రత్ జైద్ రజి ఇలా అన్నారు, "ఆమె నా సోదరుడి కుమార్తె." ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం పిన్నమ్మకు అనుకూలంగా ఈ విషయాన్ని నిర్ణయించారు, ఆపై పిన్నమ్మ తల్లి లాంటిదని చెప్పారు.

ఇది ప్రవక్త (స) పరిష్కరించిన మరొక విషయం. ఇలాంటి అనేక విషయాలు ఖజాలో వివాదాస్పదంగా ఉన్నాయి. ఖాలా పిన్నమ్మ తల్లి లాంటిదని మరియు బిడ్డను ఆమెకు ఇవ్వాలని ప్రవక్త (స) అన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం హ(జ్రత్ అలీ రజితో, "నువ్వు నా నుండి వచ్చావు మరియు నేను నీ నుండి వచ్చాను" అని అన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం హ(జ్రత్ అలీ రజితో ఇలా అన్నారు, "నువ్వు నా నుండి వచ్చావు మరియు నేను నీ నుండి వచ్చాను." ప్రవక్త (స) వారిని ఈ విధంగా ఓదార్చారు. ప్రవక్త (స) హ(జ్రత్ జాఫర్ రజితో ఇలా

అన్నారు. "నీ రూపం మరియు నీ నైతికత నన్ను పోలి ఉంటాయి." హజ్రత్ జైద్ రజితో ఇలా అన్నారు. "నీవు మా సోదరుడు మరియు మాలో విముక్తి పొందిన వారిలో ఒకడివి." హజ్రత్ అలీ రజి ఇలా అన్నారు "నీవు హజ్రత్ హంజా రజి కుమార్తెను వివాహం చేసుకోవా?" ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, "ఆమె నా పాల సోదరుడి కుమార్తె. నేను ఆమెను వివాహం చేసుకోలేను." అని అన్నారు. జుల్-హజ్జా నెలలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మదీనాకు తిరిగి వచ్చారు. **(సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, హదీస్ 4251)**

బాను సులైమ్‌తో అఖ్రామ్ బిన్ అబూ ఔజా చేసిన మరొక యుద్ధ ప్రస్తావన గలదు. ఈ యుద్ధం జుల్-హిజ్జా, హిజ్రి 7 సం॥ లో జరిగింది. మదీనా సమీపంలో నివసించే బను సులైమ్ వైపుకు హజ్రత్ అఖ్రామ్‌ను యాభై మందితో పాటు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపారు. బను సులైమ్ నుండి ఒక గూఢచారి హజ్రత్ అఖ్రామ్‌తో పాటు బయలుదేరినాడు. ఆ తరువాత అతను ముందుకు వెళ్లి తన ప్రజలను అప్రమత్తం చేశాడు, వారు పెద్ద సైన్యాన్ని సేకరించారు. హజ్రత్ అఖ్రామ్ వారిని చేరుకున్నప్పుడు, బను సులైమ్ వారిపై పోరాడటానికి సిద్ధంగా ఉన్నారు. హజ్రత్ అఖ్రామ్ వారిని ఇస్లాం వైపు ఆహ్వానించారు. వారు ఇలా సమాధానమిచ్చారు: "మీరు మమ్మల్ని ఆహ్వానించేది మాకు అవసరం లేదు." దీని తరువాత, రెండు వైపులా కొంతసేపు బాణాలు ప్రయోగించారు. ఈ సమయంలో, బను సులైమ్‌లు బలగాలను అందుకున్నారు మరియు వారు ముస్లింలను అన్ని వైపుల నుండి చుట్టుముట్టారు. వారిలో ఎక్కువ మంది అమరులయ్యే వరకు ముస్లింలు భీకర యుద్ధం చేశారు. హజ్రత్ అఖ్రామ్‌రజి కూడా తీవ్రంగా గాయపడి మరణించిన వారిలో పడిపోయారు. తరువాత ఆయన 1వ సఫర్, హిజ్రి 8వ సం॥లో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నారు. **(అల్-తబాకత్ అల్-కుబ్రా, వాల్యూమ్. 2, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, 1990, పేజీ. 94) (ఫుర్హాంగ్-ఎ-సిరాత్, జవార్ అకాడమీ, పేజీ. 155)**

తర్వాత హజ్రత్ గాలిబ్ బిన్ అబ్దిల్లా-లైసీ కదీద్ వారితో చేసిన యుద్ధ ప్రస్తావన గలదు. దైవ ప్రవక్త హజ్రత్ గాలిబ్ బిన్ అబ్దిల్లా లైసీ రజిను హిజ్రి 8 వ సం॥ సఫర్ మాసంలో బను లైత్ తెగకు చెందిన బను ములావిహ్ తెగ వైపు పంపారు, బను ములవవిహ్ కదీద్‌లో నివసించేవారు. కదీద్ మదీనా నుండి సుమారు 208 మైళ్ల దూరంలో ఉంది. **(ఘజ్వాత్ వా సరయా, ఫరీదియా పబ్లిషర్స్, సాహివాల్, పేజీ. 413బీ షార్ అల్-జుర్కానీ, వాల్యూం. 3, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, పేజి. 332) (ఎన్‌సైక్లోపీడియా సిరత్-ఉన్-నబీ, జామ్ 8, పబ్లిష్ 8)**

సహీ-బుఖారీలో, కదీద్ ఉస్ఫాన్ మరియు ఖుదైద్‌ల మధ్య ఉన్న నీటి చెలిమ పేరు అని పేర్కొనబడింది. **(సహీ-బుఖారీ, కితాబు-సామ్, హదీస్ 1944)**

ఒక కథనం ప్రకారం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం హజ్రత్ గాలిబ్ రజిను 15 మందితో కూడిన బృందంతో పంపారు. ఈ యుద్ధంలో, ముస్లింలు లేవనెత్తిన నినాదం "అమిత్, అమిత్" హజ్రత్ జుందుబ్ బిన్ మకిస్ రజి ఇలా వివరించారు: "ప్రవక్త (స) హజ్రత్ గాలిబ్ బిన్ అబ్దిల్లా రజిను ఒక యుద్ధానికి పంపారు, మరియు నేను ఆ యుద్ధంలో పాల్గొన్నాను. ప్రవక్త (స) మమ్మల్ని కదిద్‌లోని బను ములావ్విహ్‌పై దాడి చేయమని ఆదేశించారు. ఆ విధంగా, మేము బయలుదేరి కదిద్ చేరుకున్నాము. మేము కదిద్ చేరుకున్నప్పుడు, మాకు ఇబ్న్ బర్సా హరిస్ బిన్ మాలిక్ లైసి ఎదురు పడ్డాడు. మేము అతనిని బంధించాము. ఆయన ఇలా అన్నాడు: 'నేను ఇస్లాం మతంలోకి మారడానికి బయలుదేరాను మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంను చూడటానికి వెళ్తున్నాను.' మేము, 'మీరు నిజంగా ఇస్లాం మతంలోకి మారడానికి బయలుదేరితే, ఒక పగలు మరియు ఒక రాత్రి సౌకర్యాలు మీకు హాని కలిగించవు. (అంటే అతను జైలులో ఉంటే, అది అతనికి ఎటువంటి హాని కలిగించదు) కానీ మీకు ఏవైనా ఇతర ఉద్దేశాలు ఉంటే, మేము త్వరలోనే తెలుసుకుంటాము.' అని అన్నాము. కాబట్టి, మేము అతన్ని గట్టిగా కట్టివేసి, నల్లటి రంగు బానిస సువైద్ బిన్ మస్హర్‌ను కాపలాగా ఉంచాము. సూర్యాస్తమయానికి మేము కదిద్ చేరుకున్నాము. మేము లోయకు ఒక వైపున ఉన్నాము. నా సహచరులు నన్ను గూఢచారిగా పంపించారు. నేను ఒక చిన్న కొండపైకి ఎక్కాను. అక్కడి నుండి నేను వారిని గమనిస్తున్నాను. నేను దాని పైకి చేరుకున్నాను. తల పైకెత్తి కడుపు మీద పడుకున్నాను. అప్పుడు, ఒక వ్యక్తి తన గుడారం నుండి బయటకు వచ్చి నన్ను చూశాడు. అతను ఒక బాణం వేయగా అతి నా పక్కన పడింది. మరొక కథనం ప్రకారం, ఆ బాణం నా కళ్ళ మధ్య, నా నుదిటిపై పడింది అని అతను చెప్పాడు - అయినప్పటికీ నేను నా స్థానంలో స్థిరంగా ఉన్నాను. తరువాత అతను రెండవ బాణం వేశాడు, అది నా భుజానికి తగిలింది. నేను దానిని తీసి పక్కన పడేశాను, అతను అప్రమత్తం కాకుండా ఉండటానికి నా స్థానంలోనే స్థిరంగా ఉండిపోయాను. చివరికి, అతను తన గుడారానికి తిరిగివెళ్ళాడు. మేము వారికి కొంత విరామం ఇచ్చాము, మరియు వారు సంతృప్తి చెంది నిద్రలోకి జారుకున్నప్పుడు, తెల్లవారుజామున మేము వారిపై దాడి చేసాము. మేము వారి యోధులను చంపాము, వారి ఆయుధాలను, వారి పశువులను తీసుకోని వచ్చాము. అప్పుడు వారిలో ఒకరు కేకలు వేసి, మా బలాన్ని మించిన బలీయమైన సైన్యాన్ని సేకరించారు. మాపైకి ఒక బలమైన సైన్యం వచ్చింది. మేము జంతువులతో మా మార్గంలో కొనసాగాము మరియు ఒక్కసారి కూడా వెనక్కి తిరిగి చూడలేదు. మేము ఇబ్న్ బార్సా మరియు అతని సహచరుడిని దాటుతున్నప్పుడు, మేము వారిని మాతో పాటు తీసుకొని బయలు దేరాము. శత్రువు ఎంత దగ్గరగా వచ్చాడంటే, మాకు మరియు వారికి మధ్య కదీద్ లోయ మాత్రమే మిగిలిపోయింది. ఆ సమయంలో, మేఘాలు లేదా వర్షం కనిపించకపోయినా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ లోయ గుండా వరదను ఉప్పొంగేలా చేశాడు. ఆ విధంగా, అల్లాహ్ ఎవరికీ తట్టుకునే శక్తి లేని, ఎవరూ దానిని దాటలేని ఒక బలగాన్ని పంపాడు. శత్రువు మా దిశ వైపు చూస్తూ, అవతలి వైపు నిలబడ్డాడు, మేము వారి పశువులను తీసుకెళ్లడం కొనసాగించాము. వారిలో ఒక్కరికి కూడా మా వైపు ముందుకు సాగే అవకాశం ఇవ్వబడ లేదు. కాబట్టి, మేము జంతువులను వేగంగా తీసుకొని వచ్చాము. శత్రువులు వెనకాలే ఉండిపోయారు. అంటే శత్రువు వెనుక ఉండి మమ్మల్ని పట్టుకోలేక పోయాడు. చివరికి, మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం గారి శుభ ప్రదమైన సన్నిధికి చేరుకున్నాము. **(షార్హ్ అల్-జుర్కానీ, వాల్యూమ్. 3, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా, పేజీలు. 332-333) (సుబుల్ అల్-హుదా వా అల్-రషద్, వాల్యూమ్. 6, బీరుట్, లెబనాన్: దార్ అల్-కోటోబ్ అల్-ఇల్మియా 1993, పేజీ. 137)**

మొత్తానికి ఈ ప్రస్తావన కొనసాగుతుంది.

ఈ సమయంలో, పాకిస్తాన్‌లోని అహ్మదీల కోసం దుఆలు చేయాలని నేను ప్రత్యేక విజ్ఞప్తి చేయాలనుకుంటున్నాను. పాకిస్తాన్‌లోని అహ్మదీలు కూడా తమ కోసం దుఆలు చేయాలి. నేను చెప్పినట్లుగా, వారు దురూద్ చదవడంపై దృష్టి పెట్టాలి వారు ఈ క్రింది వాటిని రోజుకు 200 సార్లు చదవాలి:

**సుబ్‌హానల్లాహి వబి హందిహీ సుబ్‌హానల్లాహిల్ అజీమ్ అల్లాహుమ్మా సల్లి ఆలా ముహమ్మదిన్ వ్వ అలీ ముహమ్మదిన్.**

ఇటువైపు సాధ్యమైనంత ఎక్కువ శ్రద్ధ చూపాలి. మనం ప్రార్థనలకు న్యాయం చేసి, తగిన గౌరవం ఇస్తేనే పురోగతి ఉంటుంది. ప్రార్థనలకు ఇవ్వాల్సిన శ్రద్ధ ఇంకా ఇవ్వబడడం లేదు. కొంతమంది నాకు ప్రార్థనలు మాత్రమే సరిపోవు, ఇంకేదైనా చేయాలని వ్రాస్తుంటారు. ఇంకేం చేయాలి? మన ఏకైక ఆయుధం దుఆ. ఈ విషయాన్ని గూర్చి నేను పదే పదే ప్రస్తావించాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలను చదివి వినిపించాను. దుఆలు ఎటువంటి ప్రభావాన్ని చూపవని అనుకోవడం చాలా తప్పు. దుఆలే మన విజయానికి పరిష్కారం. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రతి ఒక్కరికి దుఆ చేయు భాగ్యాన్ని కల్పించుగాకా!. మరియు దుఆలకు న్యాయం చేసేవారిగా మనల్ని తీర్చి దిద్దుగాకా!. దుఆలు ఎలాంటి ఫలితం ఇవ్వవని మరియు మనం వాటికి న్యాయం చేయకపోతే, అది మన వైపు నుండి సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌పై తప్పుడు ఫిర్యాదు అవుతుంది. ఇందుకు మనం క్షమాపణలు కోరాలి.

ఈరోజు కూడ కరాచీలో ఒక సంఘటన జరిగింది, అక్కడ అల్లర్లు మరియు ఉగ్రవాదులు, ఇస్లాంకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకున్నప్పటికీ, వాస్తవానికి వారు ఉగ్రవాదులే - మన మసీదులలో ఒకదానిపై దాడి చేశారు, అక్కడ ఒక అహ్మదీ కూడా అమరుడయ్యాడు.

**ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.**

వివరాలు ఇంకా అందలేదు. అవి అందిన తర్వాత వాటిని ప్రస్తావిస్తాను. ఇన్షా-అల్లాహ్. ఈ క్రూరమైన వ్యక్తులను త్వరగా శిక్షించడానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గాలను ప్రసాదించుగాకా!.

**(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 9 మే 2025, పేజి 2-7)**

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## దేశ పాలకుల కొరకు
## హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఆదర్శమూర్తులు

అనువాదము: న్యాసములను అర్హులైన వారికి అందజేయమని అల్లాహ్ ఆజ్ఞ. ప్రజలలో న్యాయము చేయవలసి వచ్చినప్పుడు న్యాయ సమ్మతముగనే నిర్ణయించుము. అల్లాహ్ నీకు బోధించినదే నిశ్చయముగా ఉత్తమమైనది. అల్లాహ్ నిశ్చయముగా సర్వశ్రవణ సమర్థుడు. సర్వసాక్షి. (అన్నిసా:59)

అనువాదము: మేము వారికి ప్రపంచములో బలము ప్రసాదించినచో వారు ప్రార్థనలు (నమాజ్) సలుపుదురు. దానములు (జకాత్) చేయుదురు. సత్కర్మలకై ఆదేశింతురు. పాపపు కార్యముల నుండి నివారించువారే (శరణార్థులైన విశ్వాసులు) వీరు. మొత్తము కార్యముల అంతము అల్లాహ్ చేతిలో నున్నది. (అల్ హజ్:42)

అనువాదము: నిశ్చయముగా దీనిలో (స్వర్గములో) నీవు గాని (నీ సహచరులు గాని) ఆకలితో నుందరని, నీవు నగ్నముగా నుండవని (నిర్ణయించబడినది). నీకు దాహముండదు. ఎండలో బాధ పడవు.

(తాహా:119,120)

గౌరవనీయులైన సభాధ్యక్షులు, మరియు గౌ॥ సభికులారా!. నేను మూడు సూక్తులను పఠించి, వాటి అనువాదమును వినిపించినాను. వీటిలో ఒక దేశము లేదా ఎటువంటి ప్రభుత్వమును పాలించు పాలకులకు లేదా పౌరులకు అయినను ఇరువురికి స్పష్టమైన సందేశము, ప్రణాళిక ఇవ్వనైనది.

ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో నీతి, నిజాయితీతో జరగవలెనని పౌరులకు ఉపదేశించబడెను. నీతిమంతులు, జాతీయ బాధ్యతలను నెరవేర్చు ప్రతిభావంతులైన పాలకులను ఎన్నుకొనుట లేదా నియమించుటకు నిజాయితీతో ప్రయత్నించవలెను. ప్రభుత్వము ఏర్పడిన తర్వాత దేశ పాలకులు సంపూర్ణ న్యాయము, నిజాయితీతో కులమతాలకతీతంగా, నిస్పక్షపాతంగా పౌరుల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించవలెను.

ప్రజల హక్కులలో భాగంగా ప్రాథమిక అవసరాలను తీర్చుట, కనీసం ఏ ఒక్కరు ఆకలితో అలమటించకుండా, ప్రతి ఒక్కరికి త్రాగుటకు శుభ్రమైన మంచి నీరు అందించుటకు ప్రయత్నించవలెను. శరీరమును కప్పుకొనుటకు వస్త్రములు, ప్రభుత్వ వనరులను బట్టి తలదాచుకొనుటకు గృహము అందించవలెను. ఇందు కొరకు ఇస్లాం జకాత్ (విధి దానము), పన్నుల వ్యవస్థను జారీ చేసెను.

అనంతరం ప్రజల విశ్వాసము, నమ్మకమును బట్టి ప్రార్థన చేయుటకు స్వేచ్ఛ కల్పించుట, మస్జిదులు, చర్చిలు, సీంగాగ్, మందిరముల గౌరవము, రక్షణకు తగిన ఏర్పాట్లు చేయుట ప్రభుత్వ కర్తవ్యము.

ప్రజలు తమతో పాటు ఇతరులకు కూడ సత్ప్రవర్తన, సద్గుణములు, న్యాయమును ఉపదేశించు టకు అలవాటు పడే విధంగా ఒక సమాజమును నిర్మించుటకు కృషి చేయవలెను. ప్రజలు తమతో పాటు ఇతరులను కూడ ప్రాపంచిక లేదా ధార్మిక పనులైనను సామాజిక లేదా ఆర్థిక చెడు పనుల నుండి నివారించుటకు ప్రయత్నము చేస్తుండవలెను.

ఈ సంక్షిప్త పరిచయ పదాల తర్వాత ఇప్పుడు మనము ఒక దేశ పాలకునిగా సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఆదర్శము ఎలా వుండెనో పరిశీలించుటకు పవిత్ర మదీనా నగర పాలనను వేగంగా చుట్టేద్దాం.

ప్రవక్తృత్వ ప్రకటన అనంతరం పవిత్ర మక్కాలో అత్యంత కఠిన కష్టములు, బాధలతో కూడిన 13 సంవత్సరములు గడిపి అల్లాహ్ తఆలా ఆదేశముతో యస్రబ్ వైపు వలస వెళ్ళు సంఘటన జరిగినది. మదీనా చేరుకున్న తర్వాత సామూహికంగా నమాజులను సలుపుటకు మస్జిద్ నిర్మాణము గురించి వారికి అన్నిటికంటే ముందు ఆందోళన కలిగినది. కావున మొదట 'ఖుబా' ప్రాంతములో వారు కొన్ని రోజులు విడిది చేసినందున అక్కడ ప్రథమ మస్జిద్ నిర్మించారు. తర్వాత మదీనాకు చేరుకొని వెంటనే ఇద్దరు అనాథ బాలల భూమి కొనుగోలు చేసి మస్జిద్ నబ్వీకి శంకుస్థాపన చేశారు. చాలా సాదా అయినను ఎంతో విశాలైన మస్జిద్ నిర్మించి, ఖర్జూరపు కొమ్మలతో కప్పు వేసిరి. ఈ విధంగా దైవ ఆదేశము మేరకు సామూహిక నమాజ్ కొరకు ఏర్పాట్లు చేశారు. అనంతరం మదీనా నగర పరిపాలన వ్యవస్థను చక్కదిద్దుటకు దృష్టి సారించిరి.

మదీనా ప్రభుత్వము కూడ పుష్పములతో అలంకరించి లేకుండెనని గుర్తుంచుకోవలెను. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి ప్రజల అధిక ఓట్లతో గెలుపొంది మదీనా ప్రభుత్వమునకు అధినేత కాలేదు. గణించదగ్గ కొందరు విశ్వసనీయులు ఇస్లాం సందేశము, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప సద్గుణములతో ప్రభావితులై యస్రబ్ రావాలని మనవి చేస్తుండిరి. మరొక వైపు అల్లాహ్ అభీష్టము ఈ నగరమును అవతార పురుషుని నగరముగా తీర్చిదిద్దాలని సంకల్పించెను. కనుక దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిస్సహాయ స్థితిలో రహస్యముగా తమ ఒక సహచరుడు హజ్రత్ అబూబకర్ (రజి)తో కలిసి అక్కడికి చేరుకొంటుండిరి.

కాని అల్లాహ్ తఆలా యస్రబ్‌లోని కొందరు అన్సార్‌ల హృదయములో ఎంతటి అభిమాన, విశ్వాస మనోభావాలను పుట్టించెననగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మా గృహములో నివసించాలని ప్రతి ఒక్కరు ఆశిస్తుండిరి. మరికొంత కాలము తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబీకులు, ఇతర అనుచరులు సైతం మదీనా చేరుకున్నారు. అన్నిటికంటే ముందు తమ ఇల్లు, వాకిలి వదిలిపెట్టి వస్తున్న ముహాజిర్ల (వలసదారుల) నివాస ఏర్పాట్ల సమస్య తలెత్తెను. స్వయంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఒక పరదేసిగా అక్కడికి చేరుకొనిరి. ఎలాంటి ప్రభుత్వము గాని నిధి లేదా ఆర్థిక వ్యవస్థ లేకుండెను. తప్పని పరిస్థితులలో మక్కా నుండి వచ్చిన ఒక్కొక్క వలసదారునికి మదీనాలోని ఒక్కొక్క అన్సార్‌కు మధ్య సోదర బంధుత్వమును దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏర్పాటు చేసిరి. ఈ సోదర బంధుత్వము ఎంతటి గొప్ప ఆదర్శముగా నిలిచెననగా కొందరు అన్సార్ వ్యక్తులు తమ సోదరులైన వలసదారులతో ఇట్లనిరి. ఇవి నా ఆస్తి పాస్తులు. వీటిలో సగ భాగము నీది. ఉత్తమ ప్రేమానురాగాలను ప్రదర్శిస్తు చివరికి ఇట్లనిరి. నాకు ఇద్దరు భార్యలున్నారు. ఒకరికి నేను విడాకులు ఇచ్చెదను. నిర్ణీత గడువు పూర్తి అయిన తర్వాత ఆమెతో నువ్వు వివాహము చేసుకోవచ్చును. కాని ఆ వలసదారుడు కూడ ఇట్లు బదులిచ్చెను. నీ ఆస్తి పాస్తులు నీకే చెందునుగాక! నాకు కేవలం దుకాణాల వీధి చూపెట్టి కొంత నగదు రుణంగా అందించుము. అనంతరం వారు త్వరలోనే తమ కాళ్లపై నిలబడడమే కాక ఇతరులకు ఆశ్రయము ఇచ్చే స్థాయికి చేరుకున్నారు. వీరు మదీనాలోని ముస్లిములు. మక్కా నుండి వలస వచ్చిన ముస్లిం అనుచరులు ముహాజిర్లు అనబడేవారు. వీరి ఐక్యత, సోదరభావము గురించి వివేకవంతమైన చర్యలను సంక్షిప్తంగా వివరించాను.

ఈ నగరములో ఇంకా ఏ ఏ జాతులు, వర్గములు నివసిస్తుండెనో, వాటిని తమ వెంట కలుపు కొనుటకు, ఐక్యత ఏర్పాటు చేయుటకు, ఒక వ్యవస్థలో చేర్చుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి ప్రణాళికలు రచించారు. మదీనాలో అప్పుడు యూదులు మూడు వర్గములలో ఖైన్‌ఖా వంశీయులు, నజీర్ వంశీయులు, ఖురైజ వంశీయులు నివాసముండేవారు. అన్యారాధకుల రెండు వర్గములు ఔస్, ఖజ్రజ్ ఉండెను.

ఈ ఐదు వర్గములలో ఎలాంటి వ్యవస్థ లేకుండెను. ప్రత్యేకంగా యూదుల మూడు వర్గములు స్వతంత్రంగా, స్వపరిపాలన రూపంలో విడి విడిగా వున్న కోటలలో నివాసముండేవారు.

రెండవ వైపు మక్కా ఖురైషీలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు మదీనాకు వలస పోయినందుకు, మదీనాలో బలపడుతున్నందుకు అవకాశము లభించినప్పుడు మదీనాపై దాడి చేసి ముస్లిములను అక్కడి నుండి తరిమి వేయుటలో సఫలము కావాలనని తహతహలాడుతుండిరి.

మదీనా లోపల, బయట ఇటువంటి పరిస్థితులు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులకు అనగా అన్సార్ అయినను, వలసదారులైనను కలత కలిగిస్తుండెను. ఎంతగా అనగా స్వయంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు ప్రశాంతంగా నిద్రపోలేక పోయేవారు. కావున కనీసం నగరములోని ముస్లిములు, ఇతర ముస్లిమేతర తెగలు ప్రత్యేకంగా యూదుల తెగలతో శాంతియుత వాతావరణంలో నివసించుటకు ఒక లిఖిత పూర్వక ఒప్పందము తప్పనిసరిగా కుదుర్చు కోవాలని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దూరదృష్టితో ఆలోచించిరి. దాని నియమ నిబంధనలు ఇట్లుండెను.

(1) ముస్లిములు, యూదులు పరస్పరం సానుభూతి, వినయముతో వుందురు, ఒకరు మరొకరిపై దౌర్జన్యము లేదా హింసకు పాల్పడరు.

(2) ప్రతి జాతికి ధార్మిక స్వేచ్ఛ వుండును.

(3) పౌరులందరి ప్రాణము, ధనము సురక్షితముగా వుండును.

(4) అన్ని రకాల విభేదములు, వివాదముల పరిష్కారము కొరకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆశ్రయించెదరు. ప్రతి ఒక్కరి తీర్పు వారి జాతి శాసనము ప్రకారము చేయబడును.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ఆధారంగా అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రగతి

గౌ॥ సభాధ్యక్షులు గౌరవనీయులైన శ్రోతలారా! నా ఉపన్యాస శీర్షిక "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ఆధారంగా అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రగతి" అని మీరు ఇప్పటికే విన్నారు. అల్లాహ్ తఆలా తన ప్రాచీన పద్ధతి ప్రకారము ఎప్పుడైనా ఒక అవతారపురుషున్ని, ప్రవక్తను పంపిననప్పుడు ఎంతో బలహీన, దీన స్థితిలో అతను అవతరించును. ప్రవక్త, అతనిని నమ్మినవారు తమ ఆధ్యాత్మిక ప్రయాణమును చాలా పీడిత స్థితిలో ప్రారంభిస్తారు. ప్రపంచము వారిని హింసించును, బాధ పెట్టును, ఇలా వారి ప్రాపంచిక జీవితమును చాలా కఠినతరం చేయును. నలు వైపుల నుండి వారిని బాధలకు గురి చేయును. వారు అవమానమును ఎదుర్కొంటారు. బెదిరింపులకు గురవుతారు. హీనులుగా భావించబడుతారు. అతడు తనను పంపించిన అల్లాహ్ పేరును వ్యాపింపజేయుటకు, అతని సహాయముతోనే తన గమ్యము వైపు వెళ్తుండును. అల్లాహ్ అతని హస్తమును పట్టుకొని అతనికి అతనిని విశ్వసించినవారికి ధైర్యము కల్పిస్తాడు. అతని సత్య నిదర్శనముగా భయపడకు అని చెప్తాడు.

అనగా అల్లాహ్‌ను అతని ప్రవక్తను వ్యతిరేకించు వారు నిశ్చయముగా నీచులలో గణింపబడుదురు. "నేను, నా ప్రవక్తలు గెలుపొందుదురని" అల్లాహ్ నిర్ణయించి వున్నాడు. అల్లాహ్ నిశ్చయముగా బలవంతుడు. శక్తిమంతుడు.

(అల్ ముజిదలహ్:21-22)

అల్లాహ్ తఆలా తన అవతరాపురుషులకు ధీమా కల్పిస్తు ఇట్లనెను.

అనగా మా నిర్ణయము మా దాసులు అనగా ప్రవక్తల కొరకు ముందే జరిగి వున్నది. (అదేమనగా) వారికి సహాయము చేయబడును. మా సైన్యమే (విశ్వాసుల పక్షము) జయము పొందును. (అస్సాఫాత్:172-174)

సారాంశమేమనగా సందేశహరులందరు ఎంతో బలహీన స్థితిలో అవతరిస్తారు. అనంతరం ఆయా బలహీనుల సత్య సంకేతము ఏమగుననగా అన్ని రకాల బాధలను భరిస్తుంటారు కాని సహనమును కోల్పోరు. ప్రవక్తకు అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించును.

అనగా శాంతిచిత్తులై ప్రార్థనలు (నమాజ్) చేయుచూ సహాయ్యమును అర్థింపుము. నిజమునకు వినయశీలురకే ఇది సాధ్యము. (అల్ బఖరహ్:46)

ఇంకా ఇట్లు దుఆ నేర్పించెను.

అనగా 'ఓ మా ప్రభువు! మాపై సర్వ క్షమాశక్తిని వర్షించుము. యుద్ధ రంగమున మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుతున్న పోరాటము నందు మాకు సహాయమునందించుము.

(అల్ బఖరహ్:46)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందు నుండి అనగా హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం నుండి వారి సల్లం వరకు ఈ దైవ పద్ధతిని అవలంభించడం జరిగింది. వాస్తవానికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు వారి అనుచరులు అతి పీడిత జీవితము గడిపినారని ఇస్లాం చరిత్ర సాక్ష్యముగా వున్నది. వారి సమాజ హక్కులు హరించబడెను. వారు ఇండ్ల నుండి వెల్లగొట్టబడిరి. వారికి హత్యా బెదిరింపులు ఇవ్వబడెను. వారిలో అనేక మంది హతమార్చబడిరి. ఈ హత్యోదంతం అనేక సంవత్సరములు కొనసాగెను. ముస్లిములు సహనము వహించి, దుఆలో అల్లాహ్ సహాయము కోరిరి. ఈ పీడితుల గొప్పతనము ఏమనగా హింసలు, దౌర్జన్యములు భరించి తీవ్ర ఇబ్బందులకు గురైనను వారికి అల్లాహ్ విజయము ప్రసాదించినప్పుడు వీరు తమ శత్రువులను క్షమిస్తారు. ఇదే సత్యమునకు అద్భుత సంకేతము.

గౌ॥ శ్రోతలారా! ఇదే దేవుని పద్ధతి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసులు ఈ కాలపు మసీహ్ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాం పవిత్ర కాలములో కూడ కొనసాగెను. వారి అలైహిస్సలాం ఈ శుభకర కాలములో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగానే ఇట్లు భవిష్యవాణీలు చేసిరి. వారి కాలము కూడ ఇబ్బందులతో మొదలగును, వారి కాలపు దురదృష్టవంతులైన వ్యతిరేకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులతో వ్యవహరించిన విధంగానే వారితో వ్యతహరింతురు. దీని గురించి ప్రపంచ నాయకులు, మహిమలు నేటికి కొనసాగుతున్న హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు. ఇస్రాయీల్ సంతతివారు 72 వర్గములలో విభజించుకొనిరి. నా పక్షము 73 వర్గములలో విభజించుకొనును. ఒక్కటి తప్ప మిగతావన్ని నరకములో పడును. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఒక్కదాని లక్షణము ఉమిటి? అని ప్రజలు అడిగిరి. వారిట్లు బదులిచ్చిరి. దాని లక్షణము ఏమనగా నా ఆరంభ పరిస్థితి, నా అనుచరుల పరిస్థితి వలె వారి స్థితి వుండును. నేను, నా అనుచరులు వ్యతిరేకతను ఎదుర్కొన్నాము. అలాగే వాగ్దత్త మసీహ్, అతని అనుచరులు వ్యతిరేకతను ఎదుర్కొందురు.


మహా గొప్ప పుణ్యాత్ములు హజ్రత్ ముహ్‌యుద్దీన్ ఇబ్నె అరబి రహ్మతుల్లాహ్ అలైహి ఇట్లు వ్రాసిరి. **ఇజా ఖరజ హాజల్ ఇమాముల్ మహ్దియ్యు లమ్ యకుల్లహు ఆదావున్ ఇల్లల్ ఫుఖహాఅ ఖాస్సతన్** అనగా ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరించినప్పుడు అతని కాలములో విద్యావంతులు ప్రత్యేకంగా అతనికి శత్రువులుగా మారుదురు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆరంభ కాలములో భవిష్యవాణి ప్రకారము వారి బంధువుల నుండి ఈ ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా మౌల్వీలు అతిఘోరంగా వారికి వ్యతిరేకులుగా మారిరి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బంధువులలో వారి చిన్నాన వరుస సోదరులు మిర్జా నిజాముద్దీన్, మిర్జా ఇమాముద్దీన్ వారికి బద్ధ శత్రువులుగా మారి ఇట్లనేవారు. వారు (అ) నవూజుబిల్లాహ్ దుకాణము తెరుచుకున్నారు. కొన్ని సార్లు వారు వారి (అ) ఇంటి వైపు ముఖము పెట్టి రాత్రంతా తిట్టుటకు ఒకరిని నియమించేది. ఒక సారి ఇటువంటి వ్యక్తి గురించే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పాపం! రాత్రంతా తిట్టి తిట్టి అలసిపోయాడు. కొంత భోజనము పంపండి. సుబహానల్లాహ్! తమ యజమాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వము లో వీరి (అ) ప్రవర్తనలు ఎంతో గొప్పగా వుండెను. ఖాదియాన్‌లో వారి బంధువులతో పాటు అహ్మదియేతరులు, ముస్లిమేతరులు కూడ తీవ్ర వ్యతిరేకత, బద్ధ శత్రుత్వము నెరిపేవారు. ఒకసారి హజ్రత్ అహ్మద్ నూర్ కాబ్లీ గారిట్లు వేడుకొనిరి. హుజూర్! శత్రువులు చాలా ఇబ్బంది పెడుతున్నారు, దూషిస్తున్నారు. ఎదురించుటకు మాకు మీరు అనుమతి ఇవ్వండి. బదులుగా వారు (అ) ఇట్లనిరి. సహనము పాటించండి. సహనమును ఎన్నడు వీడకండి. సహనము వహించలేనిచో కాబుల్‌కు వెళ్లిపోండి. అడ్డుగా గోడ నిర్మించి వారి (అ) దారిని అడ్డుకొనిరి. తద్వారా వారికి, వారి అనుచరులకు తీవ్ర ఇబ్బంది కలిగెను. వాజ్యము మోపబడెను. హుజూర్ అలైహిస్సలాం వాజ్యము గెలిచిరి. మీరు వారితో నష్టపరిహారము వసూలు చేసుకోగలరని చెప్పబడగా హుజూర్ వారిని క్షమించిరి. ఇది బంధువుల స్థితి. రెండవ వైపు మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ మొత్తం భారత దేశములో పర్యటించి 200 మంది మౌల్వీలతో ఫత్వాలు సమకూర్చి నవూజుబిల్లాహ్ వారు (అ) అవిశ్వాసులు, దజ్జాల్, వారి వెనుక నమాజ్ ఆమోదించబడదని, వారికి సలాం చేయుట లేదా మాట్లాడుట, సామాజిక సంప్రదింపులు నెరుపుట అధర్మమని తీర్పు వెల్లడించెను.

దీని ఫలితముగా మొత్తం భారత దేశములో వ్యతిరేకత తూఫాన్ వీచెను. అహ్మదీయులు దండించబడుతుండిరి, వారి ఆస్తులను దోచుకుంటుండిరి. తుదకు కొందరిని హతమార్చిరి. వీరిలో హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహ్మాన్ గారు అమరులు, హజ్రత్ మౌలానా అబ్దుల్లతీఫ్ గారల అమరులై అహ్మదియ్యత్ ఆకాశములో ప్రకాశిస్తున్న నక్షత్రములుగా మారిరి.

ఒక వైపు వ్యతిరేకత ఎదురవుతున్నను మరో వైపు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తఆలా జమాఅత్ అభివృద్ధి గురించి వార్తలు అందిస్తుండెను. వారికి గొప్ప విజయముల శుభవార్తలు అందిస్తుండెను.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

వారికి శుభవార్తనిస్తు అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను.

"నువ్వు ఓటమికి గురైన అనగా బాహ్యారూపంలో ఓటిమికి గురైన తర్వాత విజయుడగుదువు. నీకు శుభము జరుగును. నీవు మోయలేని భారమును మొత్తం మేము దించివేయుదుము. నీ వ్యక్తిత్వము, నీ గౌరవము, నీ ప్రతిష్ఠను అల్లాహ్ తఆలా వ్యాపింపజేయదలచెను. అల్లాహ్ తఆలా నీ ముఖమును ప్రత్యక్ష పరచును. నీ నీడ పొడిగించబడును. ఒక హెచ్చరించువాడు ప్రపంచములో అవతరించెను. ప్రపంచము అతనిని అంగీకరించలేదు. కాని అల్లాహ్ తఆలా అతనిని ఆమోదించి, పెద్ద దాడులతో అతని సత్యమును బహిర్గతపరచును. త్వరగా అతనికి ఒక పెద్ద దేశమును అందించును.... నిధులు అతని కొరకు తెరువబడును....నేను నీకు భూ అంచుల వరకు గౌరవముతో ఖ్యాతిని ప్రసాదింతును. మేము నిన్ను మసీహ్ ఇబ్నె మర్యమ్‌గా చేసితిమి." (తజ్కిరహ్:148-149)

గౌ॥ శ్రోతలారా! ఈ మహా అద్భుత భవిష్యవాణీల మేరకు ఆకాశ విజయముల పరంపర హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభకర కాలములోనే మొదలైనది. వారు 1884వ సం॥లో బరాహీనె అహ్మదియ్యాహ్ రచించినపుడు మొత్తం దేశములో అది ప్రశంసలు అందుకున్నది, దాని ద్వారా ఇస్లాం గౌరవము, స్థాయి ప్రత్యక్షం కావడం మొదలైనది. వ్యతిరేకులు సైతం ఇట్లనిరి. వారు బరాహీనె అహ్మదియ్యాహ్ ద్వారా ఇస్లాంకు గొప్ప సేవలందించారు. 1400 సం॥లలో దానికి సాటి లేదు. 1891వ సం॥లో దైవాదేశము, సువార్తవాణి ప్రకారము మసీహ్, మహ్దీ అని ప్రకటించినపుడు తీవ్ర వ్యతిరేకత ఎదురైనది. అప్పటి ప్రముఖ మౌల్వీలలో ఒకరైన మౌల్వీ నజీర్ హుసేన్ ఢిల్లీ, మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ, ముహమ్మద్ బషీర్ గారు చర్చలు జరిపారు. మౌల్వీలు పవిత్ర ఖుర్ఆన్, హదీస్ నుండి వారు మసీహ్ జీవించి వున్నారని నిరూపించలేక పోయారు. ఈ గొప్ప విజయము ఇప్పటికి కొనసాగుతుంది. ఇప్పుడైతే మౌల్వీలు మసీహ్ బ్రతికి ఉన్నారనే అంశమున మాట్లాడానికే జంకుతారు. ప్రస్తుతం మసీహ్ మరణము, ఖత్మె నబువ్వత్, వాగ్దాత్త మసీహ్ సత్యము లాంటి అంశముల గురించి పవిత్ర ఖుర్ఆన్, హదీసుల నుండి నిదర్శనములు ఇవ్వలేక తిట్ల పురాణంతోనే సరిపెట్టు కుంటున్నారు. పవిత్ర ఖుర్ఆన్ స్పష్టంగా ఇట్లు తెలిపెను.

అనగా వారి వద్దకు ఏ ప్రవక్త ఎప్పుడు వచ్చినను వారు అతనిని నీచముగా చూచుచు (పరిహసించుచుందురు) (నిరాకరించు) దాసులపై విచారము.

(యాసీన్:31)

1891వ సం॥లోనే జల్సా సాలానా (వార్షిక సభ)కు పునాది వేసి అల్లాహ్ తఆలా తెలిపిన ప్రకారం ఇట్లు ప్రకటించిరి.

"ఈ సభను సాధారణ సభల వలె భావించకండి. సత్యమును బలపర్చుటకు, ఇస్లాం కలిమా విజయము కొరకు దీనికి పునాది వేయబడెను. దీని పునాది రాయిని అల్లాహ్ తఆలా స్వహస్తముచే పెట్టెను. దీని కొరకు జాతులను సిద్ధము చేశాడు. అవి త్వరలోనే వచ్చి ఇందులో ప్రవేశించును. ఎందుకనగా ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పని. అతనికి ఏదియును అసాధ్యము కాదు."

(ఇష్తిహార్ 7 డిసంబర్ 1891)

అప్పుడు మొదటి సభలో 70 మంది పాల్గొనిరి. శత్రువులు వారిపై ఫత్వాలు జారి చేయించి ముస్లిములను వారితో కలవకుండా చేస్తూ వారి బైఅత్ చేయకుండా నిలువరించిరి. అటువంటి శత్రువులందరు ఘోరంగా విఫలమైరి. ఖాదియాన్‌లో రాకపోకలు అధికమయ్యెను.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తర్వాత అహ్మదియ్యాహ్ ఖిలాఫత్ మొదటి సంవత్సరం మొదటి వార్షిక సభలో మూడు వేల మంది పాల్గొనిరి. అలాగే ఖిలాఫత్ కాలములో జల్సా సాలానా అలంకరణలు అన్ని విధాలా పెరుగుతూ పోయినవి. సభ ప్రేక్షకుల సంఖ్య వందలు, వేల నుండి లక్షల వరకు చేరెను. ప్రపంచములోని పాతిక దేశాల ప్రతినిధులు పాల్గొనసాగిరి. మేధావులైన అహ్మదియేతరులు, ముస్లిమేతరులు, రాజకీయ నాయకులు, మంత్రులు, ప్రభుత్వ అధికారులు ఇందులో పాల్గొనడం, ఇందుకు తమ సందేశములు పంపడంను తమకు గర్వ కారణంగా భావించసాగిరి. ప్రతి మతమును ప్రేమ, ఆప్యాయత, శాంతి కొరకు పిలుపునిచ్చేందుకు ఒక వేదిక లభించినది. ఇచట కులమతాలు, ప్రాంతాలకతీతంగా ప్రతి ఒక్కరు తమ శాంతియుతత సందేశమును అందిస్తారు. అల్‌హందులిల్లాహ్. ఇప్పుడు ఈ సభ ఎమ్.టి.ఏ. ద్వారా ప్రపంచ నలుమూలలో సైతం తిలకించ బడుతుంది. ప్రపంచములోని అనేక భాషలలో దీని ప్రత్యక్ష అనువాదము చేయబడుతుంది. 2021వ అనగా ఇదే సంవత్సరంలో జరిగిన ఇంగ్లాండ్ వార్షిక సభలో ఒక విచిత్ర దృశ్యము కనిపించెను. వివిధ దేశములలో వార్షిక సభను తిలకించేవారు పరస్పరం తమను తాము దర్శించుకోగలిగారు. దీని ద్వారా గత ధర్మమూర్తుల ఈ భవిష్యవాణి పూర్తి అయినది. **ఇన్నల్ ముమిన ఫీ జమానిన్ అల్‌ఖాయిము వహువ మినల్ మష్‌రిఖి లియరా అఖాహుల్లజీ ఫిల్ మగ్రిబి వకజా అల్లజీ ఫిల్ మగ్రిబి యరా అఖాహు అల్లజీ ఫిల్ మష్‌రిఖి.** (బహారుల్ అన్వార్ షేఖ్ ముహమ్మద్ బాఖిర్ అల్‌మజ్లిసి బాబ్ 27 పుట 441) అనగా ఇమామ్ మహ్దీ కాలములో ఒక విశ్వాసి తూర్పులో వున్నను అతడు పడమరలో వున్న తన సోదరుణ్ణి చూడగలడు. ఇలాగే పడమరలో వున్న వ్యక్తి తూర్పులో వున్న తన సోదరుణ్ణి చూడగలడు.

ఇలాగే ఇట్లు కూడ చెప్పిరి. **యునాదీ మునాదిన్ మినస్సమాయి బిఇస్మిల్ మహ్దీ ఫయస్‌మవు మినల్ మష్‌రిఖి వమినల్ మగ్రిబి హత్తా లా యబ్ఖా రాఖిదున్ ఇల్లస్‌తైఖజ** (అఖ్దద్దురి ఫిల్ అఖ్బారిల్ మున్తజిర్ అల్ ఫస్లుస్సాలిస్ పుట 171 ముద్రణ ఉర్దన్) అనగా మహ్దీ నామమున పిలిచేవాడు పిలుచును. అతని పిలుపు తూర్పు, పడమరలో ప్రతి వ్యక్తి వినును. తుదకు నిద్రిస్తున్న ప్రతి ఒక్కరు నిద్ర లేచును.

ఇంతేకాక ఈ సభ బైఅత్ ద్వారా మొత్తం ప్రపంచ ఆత్మలను ఐక్యత హారములో పొదుగుతున్నది. ఈ విషయము గురించి హజ్రత్ షాహ్ రఫీవుద్దీన్ గారి భవిష్యవాణి ఇట్లు గలదు. ఇమామ్ మహ్దీ కాలములో బైఅత్ చేయబడుతున్నప్పుడు **హాజా ఖలీఫతుల్లాహిల్ మహ్దియ్యి ఫస్‌మవూ లహూ వఅతీవూ** అనగా ఈ మహ్దీ ఖలీఫతుల్లాహ్. అతనిని అంగీకరించండి. అతని విధేయత వహించండి. (ఖియామత్ నామ పుట 4) వార్షిక సభ సత్యము, వాగ్దత్త మసీహ్ విజయమునకు బైఅత్ దృశ్యము ఒక అద్భుత నిదర్శనము.

కావున వార్షిక సభ సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల సత్యము, అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రగతిలో ఒక పునాది రాయిగా గలదు. అనంతరం 1894వ సం॥లో అల్లాహ్ తఆలా తన అనుగ్రహముతో మాత్రమే ఇమామ్ మహ్దీ గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము సూర్య చంద్ర గ్రహణ సంకేతమును ప్రత్యక్షపరచెను. తద్వారా సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు ఒక అద్వితీయ సంకేతముగా బహిర్గత పరచెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణి ఆకాశ సాక్ష్యముగా సూర్యుని వలె మెరుస్తూ వారి సత్యమును నిరూపించెను. కాని ప్రజలు ఈ ఆకాశ సాక్ష్యముతో ప్రయోజనము పొందనప్పుడు గత దైవ గ్రంథముల భవిష్యవాణీల ఆధారంగా ఇమామ్ మహ్దీ కాలములో మహమ్మారి (ప్లేగు వ్యాధి) వ్యాపించవలసి వుండెను. 1898వ సం॥లో హుజూర్ అలైహిస్సలాం అల్లాహ్ తఆలాతో వార్త అందుకొని మహమ్మారి గురించి భవిష్యవాణి చేసిరి. ఈ భవిష్యవాణి గురించి పవిత్ర ఖుర్ఆన్‌లో సైతం ప్రస్తావన గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దీని గురించి భవిష్యవాణి చేశారు. పవిత్ర ఖుర్ఆన్‌లోని అన్నమల్ అధ్యాయపు సూక్తి 83లో ఇట్లు ప్రస్తావన గలదు.

అనగా వారి నాశనపు భవిష్యత్ వాణి పూర్తి అయినపుడు మేము వారి కొరకు భూమి నుండి ఒక పురుగును పుట్టిం తుము. మానవులు మా సంకేతములను విశ్వసింప నందు వలన అది వారిని కాటేయును. (అన్నమల్:83)

| | |
|---|---|
| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| | |
|---|---|
| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక మునల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

హదీసులో ఇట్లు వ్రాసి వున్నది. ఇమామ్ కాలమును గుర్తించు సంకేతము ఏమనగా అప్పుడు తీవ్ర మహమ్మారి వ్యాపించును. ఏడుగురు వున్న గృహములో ఐదుగురు మరణింతురు. ఇట్లనిరి. ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరణ కంటే ముందు రెండు రకాల మరణములు సంభవించును. అనగా ఎర్రటి మృత్యువు, తెల్లటి మృత్యువు. ఎర్రటి మృత్యువు అనగా యుద్ధములు. తెల్లటి మృత్యువు అనగా మహమ్మారి. ఇది ఎంత తీవ్రంగా ప్రబలుననగా ఏడుగురు వున్న గృహములో ఐదుగురు మరణింతురు. (బహారుల్ అన్వార్ పుట 156 ఇక్మాలుద్దీన్ ముద్రణ అల్‌హైదర్ అన్నజఫ్)

కావున ఈ భవిష్యవాణీల ఆధారంగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల సువార్తవాణి దర్పణంలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో భారత దేశములో భయంకరమైన మహమ్మారి ప్రబలినది. ఇందులో లక్షలాది మంది మృత్యువువాత పడ్డారు. కాని హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తఆలా ఇట్లు సమాచార మందించెను. నీ నాలుగు గోడల మధ్య వున్నవారు టీకా వేసుకోకున్నను మహమ్మారి నుండి రక్షించబడు దురు. అనంతరం అల్లాహ్ తఆలా ప్రపంచానికి ఒక మహిమ చూపెను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంశములో లేదా వారి అలైహిస్సలాం అనుచరులలో ఒక్క వ్యక్తి కూడ మృతి చెందలేదు. దీనికి భిన్నంగా వారి విరోధులైన ఉలమాలు వారి అలైహిస్సలాంను అవమానపరిచేవారు అనేక మంది మహమ్మారి బారిన పడి మృతి చెందారు. హుజూర్ అలైహిస్సలాం మసీహ్, మహ్దీగా ప్రకటించుకొనిరి, వారి అలైహిస్సలాం భవిష్యవాణి ప్రకారము మహమ్మారి వ్యాపించినది, వారి అలైహిస్సలాం భవిష్యవాణి మేరకు వారి ప్రహరీలో వున్న వారందరు అల్లాహ్ తఆలా దయానుగ్రహముతో సురక్షితంగా వుండిరి. ఈ సమయంలో తండోపతండాలుగా ప్రజలు హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినట్లు ప్రపంచము సాక్ష్యముగా వున్నది. ఇలా మహమ్మారి కూడ వారి అలైహిస్సలాం అద్భుత ప్రగతికి ఒక సంకేతముగా నిలిచెను.

గౌ॥ శ్రోతలారా! హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభకరమైన హయాంలో వారు అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రగతి కొరకు చేసిన భవిష్యవాణీలలో ఒకటి అహ్మదియ్యాహ్ ఖిలాఫత్ గురించి గలదు. దీనిని ప్రస్తావిస్తు హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాం అల్ వసియ్యత్ పుస్తకములో ఇట్లనిరి.

“మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది, అది ప్రళయ దినము వరకు ఉంటుంది. అయితే నేను వెళ్ళనంతవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉంటుంది. ఈ దైవ వాగ్దానము **బరాహీనే అహ్మదియ్యా**లో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు. మీకు సంబంధించిన వాగ్దానమది. నేను, నీ అనుయాయులు గల ఈ సంఘానికి ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ తెల్పినాడు.” (అల్ వసియ్యత్:పుట 8)

దీని ప్రకారము 1908 మే 27వ తేదీన అహ్మదియ్యాహ్ జమాఅత్‌లో ఖిలాఫత్ (ఉత్తరాధికాదిత్వము) ప్రారంభమై ఇప్పటికి 113 సంవత్సరములు గడుస్తున్నవి. అహ్మదియ్యాహ్ జమాఅత్ ఖిలాఫత్ ద్వారా ఎంత వేగంగా అభివృద్ధి చెందినదనగా ప్రపంచములో మరెక్కడ ఇందుకు ఉదాహరణ లభించదని ప్రజలు సాక్షులుగా వున్నారు.

అహ్మదియ్యత్ ఖాదియాన్ నుండి బయలు దేరి నేడు ప్రపంచ పటములోని 213 దేశములలో వ్యాపించినది. ఈ విషయమును హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వార్షిక సభ ఇంగ్లాండ్ 2019లో ప్రసంగించిన సందర్భంగా జమాఅత్ ప్రగతిని ప్రస్తావిస్తు తెలియజేశారు. 2018-2019 వరకు అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రపంచములోని 213 దేశములలో వ్యాపించినది. హుజూర్ వివరిస్తు ఇట్లు తెలిపారు. ఇప్పటి వరకు యు.ఎన్.ఓ.లో 195 దేశములు ప్రాతినిథ్యము వహిస్తున్నాయి. ఇవి కాక ఇంకా కొన్ని దేశములు వున్నాయి. కాని వాటికి యు.ఎన్.ఓ.లో ప్రాతినిథ్యము లేదు. అయినను అవి ఒక దేశముగా తమ ఉనికిని కొనసాగిస్తున్నాయి. ఇంకా హుజూర్ ఇట్లనిరి. 1984వ సం॥ నుండి ఇప్పటి వరకు 121 దేశములలో జమాఅత్ వ్యాపించినది. ఈ రకంగా 1889 వ సం॥ నుండి 1984వ సం॥ వరకు కేవలం 92 దేశములలో జమాఅత్ వ్యాపించగా ప్రస్థానము తర్వాత కేవలం 37 సం॥లలో 121 దేశములలో జమాఅత్ స్థిరంగా ఏర్పడినది. కావున హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ తఆలా అందించిన విజయ భవిష్యవాణీలు సత్యమైనవని, అవి నిర్ణీత సమయములో పూర్తి అయినవని, వారి సత్యమునకు ఇవి ప్రకాశిస్తున్న సంకేతములని ఈ అఖండ విజయము స్పష్టము చేస్తున్నది.

దీనికి తోడు హుజూరె అన్వర్ తాజా అనగా 2021వ సం॥ వార్షిక సభ సందర్భమున ఒక్క సంవత్సరంలో జమాఅత్‌కు లభించిన ఆశ్చర్యకర ప్రగతి వివరములను తెలియజేశారు. అది వారి అలైహిస్సలాం సత్యము, అహ్మదియ్యాహ్ ఖిలాఫత్ సత్యమునకు గట్టి సాక్ష్యముగా నిలిచెను. మన ఇమామ్ మహ్దీ అవతరణ గురించి, వారి విజయము గురించి మన నాయకులు, ఆదర్శమూర్తులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణీలు కూడ నిజమేనని ఈ విజయము ద్వారా తెలుస్తుంది.

హుజూర్ అఖ్దస్ కేవలం ఒక్క సంవత్సరంలోని అభివృద్ధిని ప్రస్తావిస్తు ఇట్లనిరి. ఒక్క సంవత్సరంలో 403 క్రొత్త జమాఅత్‌లు స్థాపించబడినవి. 829 చోట్ల మొదటి సారి జమాఅత్ ప్రారంభమైనది. 211 మస్జిదులు నిర్మించబడినవి. 92 దేశములలో 384 పుస్తకములు, లీఫ్ లెటెస్ 39 భాషలలో ముద్రించబడినవి. 129 నూతన ప్రచార కేంద్రములు స్థాపించబడినవి. ప్రపంచములోని 102 దేశములలో జమాఅత్ వ్యాసములు ప్రచురించబడినవి. 90 దేశముల గ్రంథాలయములలో పుస్తకములు పెట్టించబడినవి. 1970 పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినవి. 103 దేశములలో 69 లక్షల కంటే అధిక లీఫ్‌లెట్స్ పంచి పెట్టబడినవి.

అల్‌హందులిల్లాహ్! ప్రస్తుతం ఎమ్.టి.ఏ. 8 చానళ్లు ప్రసారమగుతున్నవి. 24 గంటలు ప్రపంచములోని 17 భాషలలో ఇస్లామ్ కార్యక్రమాలు ప్రసారమగుతున్నవి. వీటి ద్వారా లక్షల మంది ప్రయోజనము పొందుతున్నారు.

27 రేడియో స్టేషన్లు నడుస్తున్నవి. పుస్తక శిబిరములను 22 లక్షల మంది సద్వినియోగం చేసుకున్నారు. హ్యూమేనిటి ఫస్ట్ ద్వారా 345 వైద్య శిబిరములు నిర్వహించబడినవి.

75 వేల కంటే అధిక వాఖిఫీన్ అనగా జీవితము సమర్పించు బాల బాలికలతో కూడిన ఆధ్యాత్మిక సైన్యము సిద్ధమగుతుంది.

సుమారు (3000) మూడు వేల వాటర్ పంప్ సెట్లు ఏర్పాటు చేయబడెను.

కేవలం 2020-21 సం॥లో 1,21,179 క్రొత్త బైఅత్‌లు అయినవి. ఫల్‌హందులిల్లాహ్ అలా జాలిక్.

చివరలో అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రగతి గురించి ప్రత్యేకంగా ఖాదియాన్ దారుల్ అమాన్ అభివృద్ధి గురించి సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాం గొప్ప భవిష్యవాణీలను కూడ నేను ప్రస్తావించదలచితిని. ఇది ఐదవ ఖిలాఫత్ శుభకర కాలములో ఎంతో ఉన్నత రీతిలో పూర్తి అయినది. ఫల్‌హందులిల్లాహ్ అలా జాలిక్.

హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు భవిష్యవాణి చేసిరి.

“ఖాదియాన్ సూర్యుని వలె ప్రకాశించి, ఇదొక సత్యవంతుని స్థలమని నిరూపించు రోజు ఒకప్పుడు తప్పక వచ్చును.” (దాఫివుల్ బలా-రూహానీ ఖజాయిన్ సంపుటి 18)

ఖాదియాన్ ఈ అభివృద్ధి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభకర కాలము నుండి నాలుగవ ఖిలాఫత్ కాలము వరకు క్రమంగా జరిగినది.

| వర్తమాన ఖలీఫా వాక్యములు | “అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. ” (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 09 OCT 2025, Issue No - 41

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

అనంతరం ఐదవ ఖిలాఫత్ పవిత్ర కాలములో గొప్ప విప్లవాత్మక అభివృద్ధి మొదలైనది.

ఖాదియాన్ ప్రచారము ఎమ్.టి.ఏ. ద్వారా ప్రత్యక్షంగా ప్రపంచ నలుమూలలలో ఉర్దు, అరబి, ఆంగ్ల ప్రసారాల ద్వారా జరుగుతుంది.

ఖాదియాన్‌లో శరవేగంగా అహ్మదీ జనాభా పెరుగుతుంది.

ఖాదియాన్‌లో చాలా అందమైన భవనములు నిర్మించబడుతున్నవి. వీటిలో కేంద్ర మస్జిదుల నిర్మాణము, విశాలత, ఇతర వీధులలో మస్జిదుల నిర్మాణము, మినారతుల్ మసీహ్ అలంకరణ, దారుల్ మసీహ్ మరమ్మతు, బహిష్తి మఖ్‌బరహ్‌లో ద్వితీయ శక్తి బహిర్గతమైన ప్రాంత అలంకరణ, స్మారకం, హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర సమాధి చుట్టు క్రొత్తగా నిర్మించిన ప్రహరి గోడ. దీని నిర్మాణ సందర్భమున ఖాదియాన్ జమాఅత్ సభ్యులకు కాపలా విధులు నిర్వహించే గొప్ప అనుగ్రహము లభించినది. జామిఅహ్ అహ్మదియ్యహ్ నిర్మాణము. కార్యాలయము నిర్మాణము. నూరుద్దీన్ గ్రంథాలయ గొప్ప సముదాము. గెస్ట్ హౌజ్‌ల నిర్మాణము. లజ్న ఇమాఇల్లాహ్ భారత్ కార్యాలయ నిర్మాణము. నూర్ ఆసుపత్రి గొప్ప భవన నిర్మాణము. ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్. పాత పాఠశాలలో సదర్ అన్జుమన్ అహ్మదియ్యహ్ కార్యాలయముల నిర్మాణముతో పాటు గౌరవప్రదమైన సెటింగ్ మరియు అలంకరణ.

అల్‌హందులిల్లాహ్! నేడు ఖాదియాన్ గతము కంటే అధిక రీతిలో ప్రపంచ ఆకర్షణ కేంద్రంగా నిలిచినది. ఇదంతా ఖిలాఫత్ గొప్ప అనుగ్రహము. ఖాదియాన్ హక్కులు చెల్లించుటకు, తమ తమ బాధ్యతలను నెరవేర్చుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

“మీలో ప్రతి ఒక్కరి బాధ్యత ఏమనగా .... తన సంపూర్ణ ప్రగతి, అభివృద్ధికి మూలము ఖిలాఫత్ తో ముడివడు వుండుటలోనే గలదని ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. తమను తాము ఇమామ్‌తో జోడించుకొని వున్న వ్యక్తి మాత్రమే జమాఅత్‌కు ప్రయోజనము కలిగించగలడు. తమను తాము ఖిలాఫత్‌తో జోడించుకొని వుండని వ్యక్తి ప్రపంచ విద్యలు ఎన్నిటిలో ఆరితేరినను అతని స్థాయి శూన్యమే. మీ తెలివి తేటలు, ప్రణాళికలు ఖిలాఫత్ ఆధ్వర్యములో వున్నంత వరకు, తమను తాము ఇమామ్ విధేయులుగా వుంచుకొన్నంత వరకు, అతని సంజ్ఞల ప్రకారము నడుచుకొన్నంత వరకు అల్లాహ్ తఆలా సహాయ, సహకారము మీకు అందుతుండును.” (అల్ ఫజల్ దిన పత్రిక 30 మే 2003 పుట 2, బదర్ 18-25 డిసంబర్ 2008)

గౌ॥ శ్రోతలారా! చివరలో నేను గొప్ప ప్రగతి గురించి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీలతో పాటు కొన్ని విశ్వాసభరిత సంఘటనలను కూడ ప్రస్తావించదలచితిని. గత రెండు సంవత్సరముల నుండి ప్రపంచము భయంకరమైన ప్రపంచ వ్యాప్త కరోనా మహమ్మారి వలన ప్రతి విభాగము అతలాకుతలమైనది. దీనికి తలవంచని శాఖ అంటు ఏది లేదు. ప్రతి చోట కష్టము, ఆపదలు దర్శనమిస్తున్నాయి. అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రతి మైదానములో ప్రగతిపథాన నడుస్తుంది. హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ద్వారా ప్రవేశపెట్టిన అహ్మదియ్యహ్ జమాఅత్ అభివృద్ధి నివేదికయే అల్లాహ్ తఆలా జమాఅత్‌కు అన్ని విభాగాలలో అభివృద్ధి అందిస్తున్నాడని నిరూపిస్తుంది. జమాఅత్ సభ్యులలో శుభము కలుగుతుంది. జమాఅత్ ధనములో శుభము కలుగుతుంది. అహ్మదియ్యహ్ ఖిలాఫత్ ఆధ్వర్యములో అంతర్జాతీయ అహ్మదియ్యహ్ జమాఅత్ రోజు రోజుకు ప్రపంచములోని ప్రతి చోట అభివృద్ధి ఢంకా మోగిస్తుంది.

చివరిలో నేను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశ్వాస భరిత పంక్తిని ప్రవేశపెట్టి నా ఉపన్యాసమును ముగిస్తాను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“నూతన భూమి, క్రొత్త ఆకాశము వుండును. సత్యపు సూర్యుడు పడమర నుండి ఉదయించే రోజులు దగ్గరలోనే వున్నాయి. ఐరోపాకు నిజమైన దేవుని గురించి తెలియును. అనంతరం పశ్చత్తాప ద్వారము మూసివేయబడును. ఎందుకనగా ప్రవేశించువారు చాలా శ్రమటోడ్చి ప్రవేశింతురు. స్వభావరీత్యా హృదయ ద్వారములు మూసుకున్న వారు, కాంతిని కాక అంధకారమును ప్రేమించు వారు మాత్రమే మిగిలిపోవుదురు. ఇస్లాం తప్ప ఇతర పక్షములన్ని నాశనమైపోవును. ఇతరత్రా దాడులన్ని నిష్ఫలమై పోవును. ఒక్క ఇస్లాం ఆకాశ దాడి తప్ప. ఎందుకనగా అది దాజ్జాలి శక్తిని ముక్కలు ముక్కలు చేయనిదే చల్లబడదు. అరణ్యవాసులు, ఎలాంటి విద్యలు లేని నిరక్షరాస్యులు సైతం తమలో భావించు, గ్రహించుకునే నిజమైన దైవ ఏకత్వము అన్ని దేశాలలో వ్యాపించు రోజులు సమీపములోనే వున్నాయి. ఆ రోజు కృత్రిమ పరిహారము మిగలదు, కృత్రిమమైన దేవుడు వుండడు. దేవుని ఒక్క హస్తము అవిశ్వాస ప్రణాళికలన్నిటిని సర్వనాశనం చేయును. కాని ఇదంతా ఏదేని ఖడ్గము లేదా తుపాకీతో కాక సత్యస్వభాము గల ఆత్మలకు జ్యోతి ప్రసాదించడంతో జరుగును. నేను చెప్తున్న ఈ విషయములు అప్పుడు అర్థమగును.”

(తబ్లీఘె రిసాలత్ సంపుటి 6 పుట 8)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“అల్లాహ్ తఆలా నాకు పదే పదే ఇట్లు వార్తనందించెను. అతడు నాకు చాలా వైభవము ప్రసాదించును, నా పట్ల అభిమానము ప్రజల హృదయములలో నాటును, నా సంస్థను ప్రపంచమంతటా వ్యాపింపజేయును, వర్గములన్నిటిపై నా వర్గమునకు విజయము ప్రసాదించును. నా సంస్థ ప్రజలు విద్య, విజ్ఞానములో ఉత్తమ ప్రతిభ పొంది తమ సత్య కాంతితో, తమ నిదర్శనములతో, సంకేతముల ఆధారంగా అందరిని మౌనము దాల్చే విధంగా చేయుదురు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి దాహము తీర్చుకొనును. ఈ సంస్థ వేగంగా పెరుగును, వ్యాపించును, తుదకు మొత్తం ప్రపంచమును ఆవహించుకొనును. మధ్యలో చాలా ఆకంటకములు కలుగును, ఆపదలు సంభవించును. కాని దేవుడు అన్నిటిని మధ్యలో నుండి తొలగించును, తన వాగ్దానమును పూర్తి చేయును. అల్లాహ్ నన్ను సంబోధిస్తు ఇట్లనెను. నేను నీకు శుభము తర్వాత శుభము ఎంతగా అందింతుననగా చక్రవర్తులు నీ వస్త్రముల ద్వారా శుభము అన్వేషింతురు.”(తజల్లియాతె ఇలాహియ్యహ్ – రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 408-410)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“ఓ సర్వ జనులారా! భూమ్యాకాశములను సృష్టించిన దేవుని భవిష్యవాణి ఇది. అతడు తన ఈ జమాఅత్‌ను అన్ని దేశములలో వ్యాపింపజేయును. నిదర్శనములు, సంకేతముల ఆధారంగా అందరిపై వారికి విజయము నొసంగును. ప్రపంచములో ఈ ఒక్క ధర్మము మాత్రమే గౌరవముతో గుర్తించబడు రోజులు సమీపములో వచ్చును. అల్లాహ్ తఆలా ఈ ధర్మము, సంస్థలో మహా గొప్ప స్థాయి, మహిమాన్విత శుభములు కలిగించును. ఈ సంస్థను అంతమొందించుటకు ఆలోచిస్తున్న ప్రతి ఒక్కరిని అల్లాహ్ అసఫలము చేయును. ఈ విజయము శాశ్వతంగా అనగా ప్రయళ దినము వరకు కొనసాగును.”

(తజ్కిరతుష్షహాదతైన్–రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 66-67)

**130 వ జల్సా సాలానా (వార్షిక సభ) ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 130 వ జల్సా సాలానా (వార్షిక సభ) ఖాదియాన్ కొరకు 26,27,28 డిశంబర్ 2025 (శుక్రవారం, శనివారము, ఆదివారము) తేదీలను ఆమోదించినారు. ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ పవిత్ర సభలో పాల్గొనుటకు సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ ఆధ్యాత్మిక సభతో ప్రయోజనము పొందే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! ఈ వార్షిక మహాసభ అన్ని విధాలా విజయవంతమగుటకు, దీని ద్వారా సత్యవంతులు మార్గదర్శనము పొందాలని ప్రార్థనలు చేయగలరు. అల్లాహ్ అందరికి ఉత్తమ ప్రతి ఫలములు అందించు గాక! **(నాజిర్ ఇస్లాహ్ ఇర్షాద్ దక్షిణ భారత దేశపు ఖాదియాన్)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz